
# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



## నల్లగొండ

5

బుధవారం 8 జనవరి 2025


**హెల్ప్‌లైన్ నంబర్లు**

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

| | |
|---|---|
| నల్లగొండ | :18004251442 |
| యాదాద్రి | :1800 425 7106 |
| సూర్యాపేట | :1800 425 1972 |

**చికెన్ ధరలు**

గుడ్డు డజన్ ధర : 72

| జిల్లా | లైవ్ | డ్రెస్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| యాదాద్రి | రూ.136 | 220 | 240 |
| సూర్యాపేట | రూ.125 | 180 | 210 |
| నల్లగొండ | రూ.130 | 180 | 200 |

ఉష్ణోగ్రత గరిష్ఠం 27.0 । కనిష్ఠం 15.8

## కూర లేదు.. కారమే..
# ఇష్టమైతే తినండి

» అల్పాహారం సమయంలో అన్నంతో పాటు కారం » ఎంజీయూలో ఘటన



మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం కృష్ణవేణి బ్లాక్‌లో మెస్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగుతున్న విద్యార్థినులు

నల్లగొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): అల్పాహారం సమయంలో అన్నం పెట్టి కూరకు బదులుగా కారంతో తినమనడంతో ఎంజీయూ విద్యార్థినులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మెస్ మెనూ అమలులో నిర్లక్ష్యంపై హాస్టల్ మెస్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగి సంబంధిత వీడియోలు సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో విషయం వెలుగుచూసింది. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రం శివారు అన్నెపర్తి సమీపంలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం(ఎంజీయూ) కృష్ణవేణి బ్లాక్‌లో ఈ సంఘటన జరిగింది. విద్యార్థినులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎంజీయూలోని కృష్ణవేణి బ్లాక్‌లో 600మంది పీజీ, బీటెక్ విద్యార్థినులున్నారు. విద్యార్థినుల భాగస్వామ్యంతో హాస్టల్‌లో మెనూ అమలవుతోంది. మంగళవారం ఉదయం విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా అల్పాహారం తయారు చేయాల్సి ఉండగా, కొంతమందికి బోండాలు వడ్డించారు. కొద్దిసేపటికి అన్నం సిద్ధంకాగా, తినేందుకు ప్లేట్లతో వచ్చిన విద్యార్థినులు కూర వడ్డించాలని కోరటంతో ఉప్పు, కారం పెట్టి ఇష్టం ఉంటే తినండి అంటూ నిర్వాహకులు చెప్పటంతో విద్యార్థినులు విస్తుపోయారు. దీంతో కొంతమంది విద్యార్థినులు అరగంట పాటు ఆందోళన చేయగా, విశ్వవిద్యాలయం హాస్టల్ డైరెక్టర్ దోమల రమేష్ అక్కడికి వచ్చి పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. ఈ ఘటన అనంతరం కొంతమంది విద్యార్థినులు బోండాలు తినగా, మిగిలినవారు అక్కడినుంచి వెళ్లిపోయారు.

**మెనూ బాగానే ఉందని**

**విద్యార్థినుల వీడియో**

విశ్వవిద్యాలయం హాస్టల్ మెస్‌లో మెనూ సరిగానే అమలవుతోందని కొంతమంది విద్యార్థినులు ఓ వీడియో విడుదల చేశారు. సంఘటన జరిగిన కొద్దిసేపటి అనంతరం వార్డెన్ల సమక్షంలో పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ మెనూ అమలులో ఎటువంటి ఇబ్బంది లేదని ఆ వీడియోలో పేర్కొన్నారు.

**అడగటంతోనే కారం అందుబాటులో ఉంచాం: రమేష్, హాస్టల్ డైరెక్టర్**

విశ్వవిద్యాలయంలో మెస్ మెనూపై అసత్య ప్రచారం తగదని హాస్టల్ డైరెక్టర్ దోమల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే తనతో పాటు డిప్యూటీ డైరెక్టర్ సాంబార్ కళ్యాణి, వార్డెన్లు రాజేశ్వరి, జ్యోతితో కలిసి వసతి గృహానికి వెళ్లి పరిశీలించామని తెలిపారు. బాలికల భాగస్వామ్యంతోనే వారు మెచ్చిన మెనూ ప్రకారమే వడ్డిస్తున్నట్లు తెలిపారు. ఉదయం అల్పాహారంగా బోండాలు ఇవ్వగాకొందరు విద్యార్థినులు తమ కుటుంబసభ్యులు అయ్యప్ప దీక్షలో ఉండటంతో స్వచ్ఛందంగా దూరంగా ఉంటున్నామని చెప్పారన్నారు. వారి కోరిక మేరకు కారం అందుబాటులో ఉంచినట్లు వివరించారు. బీటెక్ విద్యార్థినులకు పరీక్షలు జరుగుతున్న సందర్భంగా వారి కోసం సిద్ధం చేసిన అన్నంలో కొందరు విద్యార్థులు ఇష్ట ప్రకారమే కారంతో తిన్నారని పేర్కొన్నారు.




# అతని పేరు చెబితే..
# హాడల్!

అతని పేరు చెబితే వ్యవసాయశాఖ ఉద్యోగులు, అధికారులు ఉలిక్కిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఈవోలు మొదలుకొని డివిజన్, జిల్లాస్థాయి ఉద్యోగులు, అధికారులే కాదు కమిషనరేట్‌లో పనిచేసే ఉద్యోగులు సైతం అతని పేరు చెబితే వణికిపోతున్నారు. సమాచార హక్కు చట్టాన్ని అడ్డంపెట్టుకొని దరఖాస్తులు పెట్టిస్తూ, భారీగా వసూళ్లకు పాల్పడుతున్నాడని సదరు ఉద్యోగులు, అధికారులు వాపోతున్నారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)

సమాచార హక్కుచట్టం కింద తమని ఏ సమాచారమడిగినా ఇస్తామని, అవతవకలకు పాల్పడితే వెల్లడి చేయవచ్చని వ్యవసాయ శాఖలోని అధికారులు పేర్కొంటున్నారు. అదే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవచ్చని, కానీ సదరు వ్యక్తి మాత్రం దరఖాస్తులు పెట్టించి ఆతర్వాత ఉపసంహరించుకుంటానని, సెటిల్‌మెంట్లు చేసుకోవాలని రాయబారాలు చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని ఉద్యోగులు, అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయాన్ని బహిరంగంగా చెప్పుకోలేకపోతున్నామని, అలాగని అతను ఆశించినరీతిలో ముడుపులు కూడా ఇవ్వలేకపోతున్నామని బాధపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఒక రాజకీయపార్టీలో సామాన్యకార్యకర్తగా కొనసాగే ఈ వ్యక్తి సాగిస్తున్న బెదిరింపుల దందాతో వ్యవసాయశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులకు తలనొప్పిగా మారింది.

» ఆర్టీఐ దరఖాస్తుల పేరుతో వసూళ్లు

» సమాచారం వెల్లడించకుండా సెటిల్‌మెంట్లకు తెగబడుతున్న అక్రమార్కులు

» కట్టడి చేయాలని వేడుకుంటున్న ఉద్యోగులు

నల్లగొండ జిల్లాకు చెందిన.. రాజధానికి సమీపంలో ఉండే ఒక మండల ఏవో, ఏఈవోలు రైతుబీమా క్లెయిమ్ విషయంలో తప్పుడు డాక్యుమెంట్లు నమోదు చేశారని వారిపై సమాచారహక్కుచట్టం కింద దరఖాస్తు పెట్టించిన ఈ వ్యక్తి వారితో మధ్యవర్తి ద్వారా రాజీ కుదుర్చుకుని, మధ్యవర్తి ద్వారానే రూ.లక్ష వసూలు చేశారని పేర్కొంటున్నారు.



**ఏడీఏకి ముప్పుతిప్పలు**

ఉమ్మడి జిల్లాకు చెందిన ఒక ఏడీఏని బెదిరింపులకు పాల్పడుతున్న ఈ వ్యక్తి.. అతను పనిచేసిన అన్ని డివిజన్లలో పనిచేసిన కాలమంతటికీ సంబంధించిన సమస్త వివరాలు అడుగుతాడు. ఏడీ, ఏవోల వాహన అలవెన్స్‌లు, ట్రావెలింగ్ బిల్లులు, కార్ల బిల్లులు, మీటర్ రీడింగులు, సంబంధిత డివిజన్లలోని ఏఈవోలు, ఏవోలు, ఇతర సిబ్బంది సంబంధించిన సర్టిఫికెట్ల జీరాక్స్‌లు, సంబంధిత అధికారి తాను పనిచేసిన చోట్ల ఎవరెవరికి ఎలాంటి మెమోలు, నోటీసులిచ్చారనే అంశాలతో సహా ఆయా డివిజన్లలో పనిచేసిన అధికారులందరి వేతనాలు, జీతభత్యాలు, హెచ్‌ఆర్ వివరాలు, హౌసింగ్ లోన్ల వివరాల వంటి వ్యక్తిగత విషయాలను సైతం దరఖాస్తుల్లో పేర్కొంటూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని సదరు అధికారులు, ఉద్యోగులు వాపోతున్నారు. రైతుబంధు లిస్టులు, పీఎంకేపై జాబితాలు, అప్‌లోడ్ వివరాలు, రిజెక్ట్ చేసిన వివరాలు, కారణాలు తెలపాలని కోరుతున్నారని, ఇదంతా..

-మిగతా 7వ పేజీలో...

**దరఖాస్తు పెట్టడం, ముడుపుల బేరం కుదుర్చుకోవడం**

నల్లగొండ జిల్లాలో ఒక ప్రధాన పట్టణానికి చెందిన ఈ వ్యక్తి ఒక రాజకీయపార్టీలో కార్యకర్తగానూ కొనసాగుతున్నాడు. వ్యవసాయశాఖలో ఒకరిద్దరు ఏఈవోలతో స్నేహంగా ఉంటూ ఆశాఖలో జరిగే రోజువారీ కార్యక్రమాలపై అవగాహన పెంచుకొని, ఆ అవగాహననే తన అక్రమ సంపాదనకు సాధనంగా వినియోగించుకుంటున్నాడు. ఏఈవోలు, ఏవోలు, ఏడీఏలు, సీనియర్‌అసిస్టెంట్ల వరకు పెద్దసంఖ్యలో ఇతని బాధితులున్నారు. తొలుత బాధితులపై సమాచార హక్కుచట్టం ద్వారా ఉద్యోగ ఉల్లంఘన, అవకతవకలున్నాయంటూ వాటి వివరాలు తెలియజేయాలని కోరుతూ సమాచార హక్కు చట్టం కింద తనకు సంబంధించిన వ్యక్తులతో దరఖాస్తు చేయిస్తారని ఆరోపణలున్నాయి. ఆతర్వాత శాఖలో తనకు సన్నిహితంగా ఉండేవారి ద్వారా సదరు బాధితులకు రాయబారం పంపి, తనతో సెటిల్‌మెంట్ చేసుకుంటే, దరఖాస్తుని ఉపసంహరింపజేస్తానని చెబుతూ వారిని ఒత్తిళ్లకు లోనుచేసి రూ.40వేల నుంచి రూ.1లక్ష వరకు వసూలు చేస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఇతను, ఇతని బృందం సమాచారహక్కుచట్టం కింద దరఖాస్తులు పెట్టడమే తప్ప ఆ సమాచారం తీసుకొని అవకతవకలపై ఒక్క సమాచారం కూడా వెల్లడి చేయలేదని, కేవలం దరఖాస్తుల ద్వారా బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయడానికే ఆర్‌టీఐ కింద దరఖాస్తు చేస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు.

## మునిసిపాలిటీలకు రూ.125కోట్లు

● ఐదేళ్ల పెండింగ్ నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

● నిధుల వినియోగానికి పాలకవర్గాలకు 18 రోజులే అవకాశం

● అత్యధికంగా నల్లగొండకు రూ.28 కోట్లు ● అత్యల్పంగా నందికొండకు రూ.77,360




6

## సాగర్ డ్యామ్‌పై గుంతల పూడ్చివేతకు చర్యలు

● సాగర్ నియోజకవర్గంలోని ప్రాజెక్టులపై అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

● హాజరైన సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి

● నెల్లికల్లు ఎత్తిపోతల టెండర్ల ప్రక్రియ పూర్తికి ఆదేశాలు

7



## గ్రామాభివృద్ధికి
# సహకారమందిస్తా

» శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

» అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 6.5కోట్ల నిధులు మంజూరు



ఉరుమడ్లలో గుత్తా సుఖేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్థులు

చిట్యాలరూరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): తన స్వగ్రామం అభివృద్ధికి సహకారం అందిస్తానని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయించినందున గ్రామస్థులు, రైతులు హర్షం వ్యక్తంచేస్తూ మంగళవారం చిట్యాల మండలం ఉరుమడ్లలో చైర్మన్ నివాసంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకేనని, తాను ఎక్కడ ఉన్నా ఏ పదవిలో ఉన్నా కూడా పుట్టిన ఊరు బిడ్డనేనని పుట్టిన గడ్డను మరచిపోనన్నారు. స్వగ్రామ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని అంతేకాకుండా ప్రత్యేక శ్రద్ధను చూపుతానన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల నుండి చిన్నకాపర్తి పంచాయత్‌రోడ్డు, ఉరుమడ్ల, పటేల్‌కుంట చెరువు, ఉరుమడ్ల పెద్దచెరువు ట్యాంక్‌బండ్ అభివృద్ధికి రూ.6.50కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మున్ముందు కూడా అభివృద్ధి నిధులు మంజూరు చేయిస్తానన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ఇలాత్రిపాఠి**

నల్లగొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్, డైరీని కలెక్టరేట్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ప్రభుత్వం పాఠశాలలకు, విద్యా ర్థులకు అందజేస్తున్న సౌకర్యాల గురించి సమాజానికి, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. వారిని పాఠశాల నిర్వహణలో భాగస్వాములను చేయడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించవచ్చని, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు, నిలకడను సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ఏడాది జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా డీఈవో బిక్షపతి తన కార్యాలయంలో టీఆర్‌టీఎఫ్ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి జనార్ధన్, తరాల పరమేష్‌యాదవ్, ముప్పిడి మల్లయ్య, జానకిరెడ్డి, సైదులు, జలేందర్‌రెడ్డి, సూర్యానారాయణ, వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, షమీమ్ బేగం, సునిత, రేణుక పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

# పాఠశాల అభివృద్ధికి సహకారం ఆనందంగా ఉంది

**విశ్రాంత ఐజీ మురళి**

నాగార్జునసాగర్, జనవరి7(ఆంధ్రజ్యోతి): తనకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నస్థాయికి ఎదిగేలా ఉపయోగపడిన పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని విశ్రాంత ఐజీ మురళి అన్నారు. సాగర్ ఫైలాన్‌కాలనీలో ఉన్న ప్రభుత్వ మోడల్ హైస్కూల్‌లో విద్యానభ్యసించిన పలువురు విశ్రాంత ఉద్యోగులు పాఠశాలలో అన్ని తరగతి గదులకు రంగులు వేయించారు. అలాగే మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షుడు మురళీ, అనంతరాములు, పురుషోత్తం, సుధాకర్, రామయ్య, రామదాసు, ఏడుకొండలు, హెచ్‌ఎం శేషు, రాజబాబు, అంజయ్య, లక్ష్మి, భాగ్య, జయరాణి, రాజేష్, నరేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విశ్రాంత ఐజీ మురళి

## సాగర్‌లో స్పీకర్ ప్రత్యేక పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

నాగార్జునసాగర్, జనవరి7(ఆంధ్రజ్యోతి): శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం సాగర్ హిల్‌కాలనీ డౌన్ పార్కు ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం హిల్‌కాలనీకి చేరుకున్న ఆయనకు ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో 40 ఏళ్ల క్రితం వివేక్ వెంకటస్వామి హైదరాబాద్‌నుంచి ఏపీకి వెళుతున్న సమయంలో హిల్‌కాలనీ డౌన్ పార్కు వద్ద కారు ప్రమాదం జరిగిందన్నారు. ఆ సమయంలో వివేక్ వెంకటస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డారని, అక్కడ ఉన్న చిన్న ఆలయంలోలో అమ్మవారు ఉండటం చూసి, ఆమె దయతోనే తాను బతికానని వివేక్ వెంకటస్వామి చెప్పారన్నారు. నాటి నుంచి ప్రతి ఏటా ఉత్సవాల సమయంలో తమ బంధువులు అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్నారన్నారు. బంధువుల కోర్కె మేరకు ఆలయాన్ని సందర్శించినట్లు వివరించారు. ఆయన వెంట అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు రాంబాబు, శ్రీను, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌సీవో స్వప్న

నాగార్జునసాగర్, జనవరి7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అందించే మెనూలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ గురుకులాల ఆర్‌సీవో స్వప్న అన్నారు. నాగర్జునసాగర్ హిల్ కాలనీలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలను, కళాశాలను మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు.

# కష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగాలు

**విద్యా కమిషన్ రాష్ట్ర చైర్మన్ ఆకునూరి మురళి**

నాగార్జునసాగర్,జనవరి7(ఆంధ్రజ్యోతి): గిరిజన, ఆదివాసీలు ప్రభుత్వం అందజేస్తున్న విద్యావకాశాలను సద్వినియోగం చేసుకొని, కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని విద్యా కమిషన్ రాష్ట్ర చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. నాగార్జునసాగర్ హిల్‌కాలనీ ప్రాజెక్టు హౌస్‌లో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించే అఖిల భారత గిరిజన, ఆదివాసీ కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతులు మూడోరోజు మంగళవారం ఆకునూరి మురళి పాల్గొని మాట్లాడారు. గిరిజన, ఆదివాసీలు విదేశాల్లో చదువుకునేందుకు ప్రభుత్వం రుణాలు అందిస్తోందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, గిరిజన నాయకులు మునినాయక్, సక్రునాయక్, నరేందర్‌నాయక్, నాగేశ్వర్ నాయక్, పాండు పాల్గొన్నారు.

**బీసీ గురుకుల పాఠశాల తనిఖీ**

విద్యాశాఖ రాష్ట్ర చైర్మన్ ఆకునూరి మురళి సాగర్ హిల్‌కాలనీలో బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల, కళాశాలలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో బీసీ గురుకులాల ఆర్‌సీవో స్వప్న, ప్రిన్సిపల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఆకునూరి మురళి

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డీఈవో

దామరచర్ల, జనవరి 7(ఆంధ్రజ్యోతి): అభ్యసన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని డీఈవో బొల్లారం భిక్షపతి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, వీర్లపాలెంలోని జడ్పీహైస్కూల్, ప్రాథమిక పాఠశాలల ను ఆయన ఆకస్మికంగా తనిఖీచేసి రిజిస్టర్, రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. పాఠ్య ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, బోధనోపకరణాల ఆధారంగా తరగతి గదిలో అభ్యసన ప్రక్రియలు రూపొందించి పాఠ్యాంశంపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే సిలబస్ పూర్తయినందున పునరభ్యాసనం చేయించి విషయాల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి వార్షిక పరీక్షలకు సంసిద్ధులను చేయాలన్నారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలన్నారు. వీర్లపాలెం జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళిక డైరీలను పరిశీలించి, రాయని వారిని మందలించారు. ఒకే ప్రాంగణంలో ఉన్న రెండు ప్రాథమిక పాఠశాలలను కలిపి నిర్వహించాలని ఎంఈవోను ఆదేశించారు. ఆయనవెంట ఎంఈవో ఎం.బాలాజీనాయక్, ప్రత్యేక అధికారి అరుణ, ప్రధానోపాధ్యాయులు పుష్పలత, శంకర్, తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి క్లిక్

# ఆహారం కోసం విహారం

● ఆహారం వేటలో వ్యవసాయ క్షేత్రాలు, నీటి వనరుల వద్ద పక్షుల సందడి ● వీటిరాకతో ప్రకృతికి కొత్త అందాలు


చెట్టు పైనుంచి చూపు



చెరువులో ఉంటూ వేట


● అద్భుతం గిజిగాడి గూడు

మనుగడ కోసం సృష్టిలో ఏ జీవికైనా ఆహారం అత్యవసరం. అందుకు పశుపక్ష్యాదులకు వేట అనివార్యం.. ఆకలి తీరే మార్గంలో పక్షులు ఎన్నో మైళ్లు, తీరాలను దాటి వస్తుంటాయి. వాటికి సరైన ఆహారం లభించే చోట కొన్ని గంటల పాటు వేచి ఉండి ఆ తర్వాత గూళ్లకు చేరుతుంటాయి. ఇలా ఉదయాస్తమ వేళల్లో పక్షులు పొలాలు, నీటి వనరులైన చెరువులు, కుంటల్లో చేరి ఆహారాన్ని, నీటిలోని కీటకాలను భుజిస్తూ కాలం వెళ్లదీస్తాయి. సాయంత్రం అరుణ వర్ణకాంతులు ఆకాశాన్ని వీడుతున్న వేళ గూటికి చేరుతుంటాయి..ఈ దృశ్యాలు అందరినీ ఆకర్షిస్తుంటాయి.. నల్లగొండ సమీపంలోని పలుప్రాంతాల్లో తీసిన చిత్రాల సమాహారం ఇది...

(స్టాఫ్‌ఫొటోగ్రాఫర్-ఆంధ్రజ్యోతి, నల్లగొండ)


స్వయంకృషి


సహపంక్తి


సహవాసం


సాయంకాలం ఇంటి బాట


నెమ్మానిలో రోడ్డు పక్కన ఉన్న చెట్ల నరికివేత

## పచ్చని చెట్లు నరికివేత

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండటంతో పచ్చని చెట్లను నరికేస్తున్నారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి నుంచి అమ్మనబోలుకు వెళ్లే దారిలో నెమ్మాని వద్ద రోడ్డు పక్కగా గతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో హరితహారం కింద మొక్కలను నాటారు. అయితే విద్యుత్ సరఫరా లైన్ కింద మొక్కలు నాటగా, కొన్నేళ్లకు ఏపుగా పెరిగి చెట్లుగా ఎదిగాయి. అయితే చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో ట్రాన్స్‌కో సిబ్బంది ఆ చెట్లను జంగిల్ కటింగ్ పేరిట తొలగించారు. అనాలోచితంగా చేపట్టిన పనులతో పచ్చని చెట్లు నరికివేతకు గురికావాల్సి రావడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## ఎడ్లబండిని నేను..

● గత కాలపు వైభవానికి చిహ్నాన్ని
● రైతుకు నేస్తాన్ని, ఇంటి సభ్యుడిని
● యాంత్రీకరణ ఇరుసులో కనుమరుగవుతున్న రైతు వాహనాన్ని

నేను మీ ఎద్దుల బండిని. రైతుకు నేస్తాన్ని. కష్టసుఖాల్లో రైతు వెంటే ఉండేవాడిని. పొలంగట్ల నుంచి మొదలు ఎరువులు, సరుకులు తెచ్చేందుకు పల్లె, పట్నం దాకా నాతోనే రైతు ప్రయాణం సాగేది. ఒకప్పుడు రైతు కుటుంబంలో నేనూ ఒకడిని. గ్రామాల్లో ప్రతీ పనికి నా అవసరం ఉండేది. పెళ్లికి, పబ్బానికీ నాపైనే వెళ్లేవారు. రహదారి వెళ్లలేని చోటుకీ నేను తీసుకెళ్లేదానిని. శాస్త్ర సాంకేతిక రంగాలు పురోగతిని సాధించడంతో వేగానికి ప్రాధాన్యం పెరిగింది. వ్యవసాయంలో యాంత్రీకరణ మొదలై నా స్థానంలో ట్రాక్టర్ వచ్చి చేరింది. వ్యవసాయంలో నా అవసరం క్రమేణా తగ్గింది. ఎద్దులను సాకటం, వాటికి గ్రాసాన్ని సమకూర్చటం ఆధునిక రైతులకు కష్టమైంది. నేడు నా మీద ఆధార పడే రైతులు చాలా అరుదనే చెప్పుకోవాలి. అక్కడక్కడ నేను కనిపిస్తున్నా, పాత కాలం నాటి నాస్వరూపం మారిపోయింది. కలప చక్రాల స్థానంలో టైర్లు, ఇనుప చక్రాలు వచ్చాయి. ఇవికూడా ఎక్కువ సంఖ్యలో కాకుండా ఏదో ఒక గ్రామంలో ఒకటోరెండో కనిపిస్తున్నాయి. పల్లెలో అక్కడక్కడ రైతుల ఇళ్ల ముందు శిథిలమై మూలన పడిఉన్న చక్రాలు, బండిఇరుసు, గడగొయ్యలు, తొట్టికట్టెలు వంటి పరికరాలు నా గత చరితకు సాక్షీభూతంగా కనిపిస్తున్నాయి. గ్రామాల్లో ఎడ్లబండి తయారు చేసే చేతివృత్తులవారు పనుల్లేక ఇతర పనులు చేసుకుంటున్నారు. 20 ఏళ్ల కిందట గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న సరుకుల రవాణాకు నన్ను ఉపయోగించేవారు. రైతులు తమ పంట పొలాల్లో వ్యవసాయ పనుల్లో విరివిగా వినియోగించేవారు. ప్రతీ గ్రామంలో పండగలకు మాతో నిర్వహించే ఊరేగింపులు సందడిగా ఉండేవి. ఆపద సమయంలో రోడ్డులేని మారుమూల గ్రామాల్లో ముఖ్య ప్రయాణ సాధనంగా నన్నే ఉపయోగించుకునే వారు. వ్యవసాయ పనుల్లో రైతులు పండించిన పంట ఉత్పత్తులను మార్కెట్‌కు ఇంటికి తరలించడంలో మా భూమిక ఎంతో ఉండేది. యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండం పుట్టగూడెంలో రెండేళ్ల క్రితం వరకూ ఇంటికో బండి ఉండేది. కానీ నేడు ఆ బండ్లు కనిపించడం లేదు. ఇకపై మేము ఓ జ్ఞాపకంగా మిగిలిపోనున్నాము. కొత్త తరం వారికి ఎండ్లబండి అంటే ఏంటో ఎట్లుండో కూడా తెలియదు. కాలానికి అనుగుణంగా ఎన్నో మార్పులు చోటు చేసుకోవటం సహజం. రైతులకు, పల్లె సీమలకు మాతో విడదీయని బంధం ఉంది.

ఇట్లు.. మీ ఎడ్లబండి

(ఆంధ్రజ్యోతి-రాజాపేట, కనగల్)


రాజాపేట మండలం పుట్టగూడెంలో వినియోగంలో లేక శిథిలమవుతున్న ఎడ్లబండి



# మునిసిపాలిటీలకు కాసుల వరద

● ఐదేళ్ల పెండింగ్ నిధులు విడుదల చేసిన ప్రభుత్వం
● ఉమ్మడి జిల్లాలోని 20 మునిసిపల్ ఖాతాల్లోకి రూ.125.60 కోట్లు

(ఆంధ్రజ్యోతి-భువనగిరి టౌన్)

ప్రస్తుత మునిసిపల్ కౌన్సిళ్ల గడువు మరో 18రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో మునిసిపాలిటీలకు కాసుల వరద పారింది. 2019 నుంచి రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా లభించిన స్టాంప్ డ్యూటీని ప్రభుత్వం ఈ నెల 3న మునిసిపల్ జనరల్ ఫండ్ ఖాతాల్లో జమచేసింది. స్టాంప్ డ్యూటీ విడుదలను అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిలిపివేయగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా ఐదేళ్ల స్టాంప్ డ్యూటీని రాష్ట్రంలోని 144 కార్పొరేషన్లు, మునిసిపాలిటీలకు సుమారు రూ.5,725 కోట్లను ఒకే దఫాలో విడుదల చేసింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలోని 20 మునిసిపాలిటీలకు ఐదేళ్ల స్టాంప్ డ్యూటీ పేరిట రూ.125,60,82,347 ఆదాయం సమకూరింది.

అత్యధికంగా నల్లగొండ మునిసిపాలిటీకి రూ.28,38,31,549, అత్యల్పంగా నందికొండకు కేవలం రూ.77,360 మాత్రమే స్టాంప్ డ్యూటీ ఆదాయం లభించింది. అయితే రాష్ట్రంలో కార్పొరేషన్లలో అత్యధికంగా జీహెచ్‌ఎంసీకి ఏకంగా సుమారు రూ.3వేల కోట్ల పైబడి, మునిసిపాలిటీలలో అత్యధికంగా నార్సింగికి రూ.281 కోట్లు, మణికొండకు రూ.231 కోట్లు జమయ్యాయి. దీంతో మునిసిపల్ జనరల్ ఖాతాలు కాసులతో గలగలమంటున్నాయి.

పట్టణాల్లోని స్థిరాస్తి క్రయవిక్రయాల సందర్భంగా రిజిస్ట్రేషన్ శాఖ 7.5 స్టాంప్ డ్యూటీని వసూలు చేస్తోంది. ఆ మొత్తం నుంచి స్థానిక సంస్థలకు స్టాంప్ డ్యూటీగా 5.5 శాతం, ట్రాన్స్‌ఫర్ డ్యూటీగా 1.5శాతం, రిజిస్ట్రేషన్ ఫీజుగా 0.5 శాతంగా పరిగణిస్తారు. ప్రతి రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ చెల్లించిన వెంటనే రిజిస్ట్రేషన్ శాఖ ఖాతాలో జమవుతుంది. అక్కడి నుంచి నిర్ధేశిత షెడ్యూల్ ప్రకారం ఆయా స్థానిక సంస్థల ఖాతాలకు చేరుతుంది. ఇదే విధానం గ్రామపంచాయతీలకు కూడా వర్తిస్తుంది. రియల్‌ఎస్టేట్‌కు అవకాశం ఉన్న మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో స్థిరాస్తుల క్రయవిక్రయాలు జోరుగా ఉండటంతో అంతే మొత్తంలో ఆయా పట్టణాలకు, గ్రామాలకు స్టాంప్ డ్యూటీ పేరిట భారీ ఆదాయం సమకూరుతోంది. ప్రజలు చెల్లించిన స్టాంప్ డ్యూటీ మునిసిపల్ జనరల్ ఖాతాలలో జమవుతుంది. ఆ నిధులతో స్థానిక అవసరాల మేరకు అభివృద్ధి పనులను చేపట్టే అధికారి ఆయా స్థానికసంస్థలకు ఉంటుంది. ఈ ఆదాయంలో ప్రభుత్వ వాటా నయా పైసా కూడా ఉండదు. అయితే అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్ణయం కారణంగా 2019 నుంచి స్టాంప్ డ్యూటీ ఆదాయాన్ని స్థానిక సంస్థలకు చెల్లించడం నిలిచిపోయింది. ఆ నిధులను అప్పటి ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. స్టాంప్ డ్యూటీ విడుదల కోసం పలు ఆందోళనలు జరిగినప్పటికీ ఫలితం మాత్రం లభించలేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత మునిసిపల్ కౌన్సిళ్ల గడువు జనవరి 26తో ముగియనున్న నేపథ్యంలో అనూహ్యంగా ఐదేళ్ల స్టాంప్ డ్యూటీని ఒకే పర్యాయం మునిసిపల్ ఖాతాల్లో జమ చేయడం గమనార్హం. అయితే గ్రామపంచాయతీల పెండింగ్ స్టాంప్ డ్యూటీని కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌లు వస్తున్నాయి.



### ఖజానా కళకళ

పట్టణాల ప్రజలు వివిధ రూపేనా చెల్లించే పన్నులతో మునిసిపాలిటీకి ఆదాయం లభిస్తుంది. పన్నుల వసూళ్లన్నీ మునిసిపల్ జనరల్ ఖాతాలో జమవుతాయి. ప్రభుత్వాలు జారీ చేసే గ్రాంట్లు ప్రత్యేక ఖాతాల్లో జమచేస్తుంటారు. జనరల్ ఖాతా నుంచి విద్యుత్ చార్జీలు, నీటి కొనుగోలు చార్జీలు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, శానిటరీ, ఇతర అభివృద్ధి పనులను చేపడుతుంటారు. జనరల్ ఫండ్ వినియోగంపై మునిసిపల్ కౌన్సిల్‌దే సర్వాధికారం. ఇదిలా ఉండగా కౌన్సిల్ గడువు 3 వారాల్లో ముగియనుండడంతో స్టాంప్ డ్యూటీ పేరిట వచ్చిన ఆదాయంతో అభివృద్ధి పనులు చేపట్టే అవకాశాలు అంతంతగానే ఉన్నట్లు తెలుస్తోంది. కౌన్సిల్ గడువు ముగిసిన అనంతరం మునిసిపాలిటీ వారీగా ప్రభుత్వం నియమించే ప్రత్యేక అధికారి అనుమతులతో పనులను చేపట్టాల్సి ఉంటుంది. అయితే కౌన్సిల్ గడువు ముగిసే లోపు ఒక్కో కౌన్సిల్ సాధారణ సమావేశం జరుగనుండడంతో స్టాంప్ డ్యూటీ నిధులతో నూతన పనులను తమ హయాంలోనే ప్రతిపాదించాలని పార్టీలకతీతంగా కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.

| మునిసిపాలిటీ | స్టాంప్‌డ్యూటీ ఆదాయం |
|---|---|
| నల్లగొండ | రూ.28,38,31,549 |
| సూర్యాపేట | రూ.26,34,49,060 |
| భువనగిరి | రూ.24,39,60,317 |
| కోదాడ | రూ.18,76,31,383 |
| మిర్యాలగూడ | రూ.14,82,47,108 |
| చౌటుప్పల్ | రూ.11,96,89,758 |
| పోచంపల్లి | రూ.4,07,43,250 |
| హుజూర్‌నగర్ | రూ.3,63,71,752 |
| ఆలేరు | రూ.3,58,45,763 |
| యాదగిరిగుట్ట | రూ.3,10,91,810 |
| దేవరకొండ | రూ.2,30,90,193 |
| హాలియా | రూ.2,20,96,559 |
| నకిరేకల్ | రూ.2,11,16,975 |
| తిరుమలగిరి | రూ.1,62,95,918 |
| చిట్యాల | రూ.1,60,68,090 |
| నేరెడుచర్ల | రూ.1,60,36,954 |
| మోత్కూరు | రూ.1,52,57,314 |
| చండూరు | రూ.89,54,324 |
| నందికొండ | రూ.77,360 |
| మొత్తం | రూ.125,60,82,347 |

### ఖరారు కాని మార్గదర్శకాలు

స్టాంప్ డ్యూటీ నిధుల వినియోగంపై ప్రభుత్వం మార్గదర్శకాలను ఖరారు చేయలేదని తెలుస్తోంది. కానీ నిధులను విడుదల చేసిన ఈ నెల 3న కమిషనర్లకు అందిన ఉత్తర్వుల ప్రకారం ఈ నిధుల నుంచి మొదటగా పెండింగ్ విద్యుత్ చార్జీలు, వేతనాలు, జీఎస్టీ, కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాల్సి ఉంటుంది. దీంతో మునిసిపాలిటీలలో పేరుకుపోయిన బకాయి విద్యుత్ చార్జీలు వసూలు కానుండడంతో ట్రాన్స్‌కోకు ఆదాయం సమకూరనుండగా కార్మికులకు పెండింగ్ వేతనాలు లభించనున్నాయి. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపు కూడా పూర్తి కానుండడంతో కార్మికులకు ఆందోళన తప్పనుంది.

## యువకుడి ఆత్మహత్య

చౌటుప్పల్ రూరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రం బీసీ కాలనీలో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం గుణమోని శ్రీశైలం(20) పూల వ్యాన్‌పై కూలీగా పనిచేస్తుంటాడు. మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. అనంతరం ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు గమనించి చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

మిర్యాలగూడ అర్బన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణమానస కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 5వ తేదీన పందిరి వేణు ఇంటికి తాళం వేసి తన కుటుంబసభ్యులతో కలిసి తిరుపతి దేవదర్శనం కోసం వెళ్లాడు. మంగళవారం ఉదయం తిరుపతి నుంచి ఇంటికి చేరుకున్న కుటుంబసభ్యులు ఇంటితాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించి ఆందోళన చెందారు. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా చోరీ జరిగినట్లు భావించి పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో రూరల్ ఎస్ఐ లోకేష్‌కుమార్ తన సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. సుమారు 15 తులాల బంగారు నగలతో పాటు కొంత నగదు చోరీకి గురైనట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. చోరీకి గురైన సొత్తు విలువ సుమారు రూ.11 లక్షలకుపైగా ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. వేణు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు.

### వేములపల్లిలోనూ...

వేములపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో తాళం వేసిన ఇంట్లో చోరీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోల కల్పన ఈ నెల 2న తన తల్లి గ్రామమైన మహబూబ్‌నగర్ జిల్లా చాడబండ గ్రామానికి వెళ్లింది. తిరిగి మంగళవారం మధ్యాహ్నం ఇంటికి చేరుకుని తలుపులు తీసి ఇంట్లోకి వెళ్లగా చోరీ జరిగినట్లు గమనించింది. సుమారు మూడు తులాల చంద్రహారం, తులం బంగారు ఉంగరాలు, 7 గ్రాముల చెవిదిద్దులతో పాటు బీరువాలోని రూ.38వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించింది. సొత్తు విలువ సుమారు రూ.4 లక్షల వరకు ఉంటుందని బాధితురాలుతెలిపింది. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కల్పన తెలిపారు.

## రూ.20 లక్షల విలువైన ఐరన్ పైపులు...

చౌటుప్పల్ రూరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం శివారులో ఓ పరిశ్రమకు చెందిన ఐరన్ నీటి పైపులు చోరీకి గురయ్యాయి. ఎస్ఐ కృష్ణమల్లు తెలిపిన వివరాల ప్రకారం వలిగొండ మండలం గోకారం నుంచి చౌటుప్పల్‌లోని దివీస్ పరిశ్రమకు నీటి సరఫరా కోసం ఐరన్ పైపులు ఎస్.లింగోటం శివారులో నిల్వచేశారు. గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి క్రేన్ సాయంతో వాటిని లారీల్లో తరలించారు. 115పైపులు చోరీకి గురైనట్లు దివీస్ ప్రతినిధి పోలీసులకు ఫిర్యాదుచేశారు. పైపుల విలువ దాదాపు రూ.20లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురి రిమాండ్

వలిగొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : గంజాయిని తరలిస్తున్న నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ ఎస్ఐ యుగేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కుంచం విజయ్‌కుమార్, వలిగొండ మండలానికి చెందిన సిరిగిరి బోయజ్‌లు సోమవారం ద్విచక్ర వాహనంపై చిట్యాల నుంచి వలిగొండ వైపుకు వస్తున్నారు. అయితే రామన్నపేటలో వాహనాలు తనిఖీ చేయగా పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి 3,760 గ్రాముల గంజాయి లభ్యమైంది. అదే రోజువారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణ చేపట్టగా మరో ఇద్దరు ఉన్నట్లు గుర్తించారు. వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్‌ను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు తప్పించుకు తిరుగుతున్నాడని ఎస్ఐ తెలిపారు. గంజాయిని తరలించినా, విక్రయించినా చట్టప్రకారం శిక్షలు తప్పవని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

# సాగర్ డ్యామ్‌పై గుంతల పూడ్చివేతకు చర్యలు

- భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష
- పాల్గొన్న మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పక్కన మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, అధికారులు

హాలియా,నాగార్జునసాగర్ జనవరి7 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ డ్యామ్ మీద పడిన గుంతలను పూడ్చివేతకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సాగర్ నియోజకవర్గ పరిధిలోని నెల్లికల్లు ఎత్తిపోతల పథకంతో సహా హైలెవల్, లో లెవల్, లింక్ కెనాల్‌తో పాటు సాగర్‌డ్యామ్ మీద పడిన గుంతల పూడ్చివేతపై స్థానిక జల సౌధలో మంగళవారం మంత్రి నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్యామ్‌పై గుంతల పూడ్చివేతకు ఐఐటీ రూర్కీ ఆధ్వర్యంలో అధ్యయనం చేయించాలని సూచించారు.

### నెల్లికల్లు ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలి

నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీటిని అందించే నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రూ.664.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే 24,624 ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. యాసంగి సీజన్ నాటికి మొదటి దశ పూర్తయితే 7,600 ఎకరాలకు నీరందించవచ్చన్నారు. అంతే కాకుండా హైలెవల్, లోలెవల్ కెనాల్‌ల మధ్యలో చేపట్టిన లింక్ కెనాల్ పనులను వేగం పెంచాలన్నారు. 15 కిలో మీటర్ల పరిధిలో 62.26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈకాల్వల నిర్మాణం కోసం కావాల్సిన 65.02 ఎకరాలకు ఇప్పటికే 43.31 ఎకరాల భూమిని సేకరించినట్లు ఆయన తెలిపారు. త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించాలన్నారు.

### చివరి భూములకు నీరు అందేలా..

చివరి భూములకు నీరు అందేలా ఏఎంమ్మార్పీ, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల పరిధిలోని 90.43 కిలోమీటర్ల మేర కాల్వలను రూ.42.26 కోట్లతో 60 మిల్లీమీటర్ల మేర కాంక్రీట్ లైనింగ్‌తో మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని ఐడీసీ ఎత్తిపోతల పథకాలలో ఎక్కువ భాగం పనిచేయడం లేదని, పనిచేయని వాటిని గుర్తించి మరమ్మతులకు అయ్యే వ్యయం తాలూకా అంచనాలు రూపొందించిన సత్వరమే పునరుద్ధరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అనుముల చెక్ డ్యాం నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, నీటి పారుదలశాఖ ముఖ్యకార్యదర్శి బొజ్జా రాహుల్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఆర్అండ్ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఈఎన్‌సీ అనిల్‌కుమార్, ఈఎన్‌సీఎం విజయ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ ఈఎన్‌సీ శ్రీనివాస్, నల్లగొండ ఎస్ఈ అజయ్‌కుమార్, సీఈ శ్రీధర్ పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

మన అధికారి MANA ADHIKARI

- పోలీస్ వ్యవస్థపై ప్రజలకు మరింత విశ్వాసం కల్పిస్తా
- సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు వెళ్లాలనుకుంటున్న యువతకు నావంతు సహకారం అందిస్తా
- భువనగిరి ఏసీపీ, ఐపీఎస్ అధికారి రాహుల్‌రెడ్డి



భువనగిరి టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పోలీస్ వ్యవస్థపై ప్రజలకు మరింత విశ్వాసం కల్పిస్తానని భువనగిరి ఏసీపీ కంకనాల రాహుల్ రెడ్డి అన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు న్యాయంచేయడం, సమాజానికి చేటుగా మారుతున్న సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. ఐపీఎస్ శిక్షణ పూర్తయ్యాక భువనగిరి ఏసీపీగా మొదటి పోస్టింగ్‌లో చేరిన 27 ఏళ్ల యువ ఐపీఎస్ అధికారి రాహుల్‌రెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్న అభిప్రాయాలు ఆయన మాటల్లోనే..

### కుటుంబ నేపథ్యం

మా స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామం. వ్యాపారరీత్యా మా తల్లిదండ్రులు కంకణాల దేవేందర్‌రెడ్డి, అరుణ కొన్నేళ్ల క్రితమే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లిలో స్థిరపడ్డారు. సోదరి ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. భార్య గౌతమి ఐఏఎస్ అధికారి.

### విద్యాభ్యాసం

ప్రాథమిక, కళాశాల విద్య, హైదరాబాద్‌లోనే కొనసాగింది. ఇబ్రహీంపట్నంలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 2018లో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాను. మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ క్వాలీఫై అయి ఇంటర్వ్యూ వరకు వెళ్లాను. ద్వితీయ ప్రయత్నంలో 218వ ర్యాంక్‌తో ఐపీఎస్ సాధించా. శిక్షణ పూర్తయ్యాక గ్రేహౌండ్స్‌లో నాలుగు నెలల పాటు విధులు నిర్వహించి మొదటి పోస్టింగ్‌లో భువనగిరి ఏసీపీగా ఇటీవల విధుల్లో చేరాను.

### అమ్మా, నాన్న ప్రోత్సాహంతోనే

అమ్మానాన్న అందించిన ప్రోత్సాహంతోనే రెండో ప్రయత్నంలో ఐపీఎస్ సాధించాను. బీటెక్ పూర్తయిన వెంటనే కరోనా ప్రారంభమైంది. అయినప్పటికీ సివిల్ సర్వీసెస్ సాధించే లక్ష్యంతో మిత్రులతో కలిసి బెంగళూరులో శిక్షణ పొందాను. మొదటి ప్రయత్నంలో ఇంటర్వ్యూ వరకు వెళ్లడంతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ద్వితీయ ప్రయత్నంలో మరింత పట్టుదలగా చదివి లక్ష్యాన్ని సాధించి 2021వ బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఎంపికయ్యాను. ఇష్టంతో చదివి లక్ష్యాన్ని సాధించాను.

### పోలీస్ వ్యవస్థపై మరింత విశ్వాసం

ఐపీఎస్ అధికారిగా ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై మరింత విశ్వాసం కల్పిస్తాను. నా సర్వీస్ పూర్తయ్యే వరకు కూడా పోలీస్‌స్టేషన్లను ఆశ్రయించే బాధితులకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తా. అలాగే పోలీస్ సిబ్బందితో స్నేహంగా ఉంటూ విధుల్లో చిత్తశుద్ధి చూపేలా ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తాను. ఒత్తిళ్లకు లొంగకుండా బాధితుల పక్షాన ఉంటాను.

### ప్రత్యేక లక్ష్యాలతో పని చేస్తాం

నేడు పలు సమస్యలు సమాజానికి సవాల్‌గా మారుతున్నాయి. అత్యాశ, అమాయకత్వంతో పలువురు సైబర్ నేరాలకు గురవుతున్నారు. దీంతో ఆర్థికంగా, సామాజిక గౌరవాన్ని కోల్పోయే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈమేరకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ నేరాల నియంత్రణకు ప్రయత్నిస్తాం. యువత జీవితాలను మసకబారిస్తున్న మాదక ద్రవ్యాల వినియోగం, సరఫరా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతాం. ఇప్పటికే తనిఖీలు కూడా ప్రారంభించాం. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తాము. రౌడీ షీటర్లకు ఎలాంటి పలుకుబడి ఉన్నప్పటికీ వారిని ఉపేక్షించం. వారి ఆగడాలను ఖచ్చితంగా అడ్డుకుంటాం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపుతాం. అలాగే పోక్సోతోపాటు అన్ని నేరాల నిందితుల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం. అన్ని తరహాల నేరాల, అక్రమ రవాణాల నియంత్రణకు సిబ్బందితో కలిసి పని చేస్తాం.

### ప్రజలకు అందుబాటులో ఉంటా

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాను. నా పరిధిలోని ప్రజలెవరైనా నేరుగా నన్ను కలువొచ్చు. విజువల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యమిస్తాను. పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణలో ఎదుర్కొనే ఇబ్బందులను నాతో నేరుగా చెప్పుకునే అవకాశం కల్పిస్తా. విధి నిర్వహణలో ఒత్తిడికి లొంగను. నేరుగా నావద్దకు రాలేని భువనగిరి టౌన్, రూరల్, బీబీనగర్, బొమ్మలరామారం పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రజలు సెల్:8712 662031 ద్వారా సంప్రదించవచ్చు.

### సివిల్ సర్వీసెస్‌పై యువతకు అవగాహన కల్పిస్తా

ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ తదితర సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలు సాధించాలని పలువురు యువత, విద్యార్థులు కలలు కంటుంటారు. స్పష్టమైన అవగాహనతో చదవడం, లక్ష్యాన్ని సాధించే వరకు నిరాశ పడకుండా పట్టుదలగా ప్రయత్నిస్తే విజయం సాధించవచ్చు. అలాగే మరో ఉద్యోగ ఆప్షన్ కూడా పదిలంగా ఉంచుకుంటే మంచిది. సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల కోసం యూపీపీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నావంతు సహకారం అందిస్తా. ఆసక్తిగల యువత, విద్యార్థులు నేరుగా నన్ను సంప్రదించవచ్చు.

## విలువైన వస్తువులను లాకర్లలో భద్రపరుచుకోవాలి : సీఐ

భువనగిరి రూరల్, జనవరి7(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సెలవుల్లో ఊర్లకు వెళ్లే వారు విలువైన వస్తువులను లాకర్లలో భద్రపరుచుకోవాలని భువనగిరి రూరల్ సీఐ ఎన్ చంద్రబాబు సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఊరికి వెళ్లే వారు తమ ఇంటి ప్రక్కన ఉన్న వారికి, సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఇటీవల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో పలు సూచనలు చేశారు. ఇంటి చుట్టు లైట్లు వేసి ఉంచాలని, ఇంటి ఆవరణలో సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని , రద్దీగా ఉండే ప్రదేశాలలో బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో ఉన్నప్పటికి లగేజి బ్యాగులతో పాటు సెల్‌ఫోన్లు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. సమావేశంలో ఎస్‌హెచ్‌వో వారణాసి సంతోష్‌కుమార్ ఉన్నారు.

## విష్ణుపురంలో నిలిచిన ప్రత్యేక రైలు

దామరచర్ల, జనవరి 7(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే ప్రత్యేక రైలు నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం విష్ణుపురం రైల్వే స్టేషన్‌లో సుమారు గంటన్నరపాటు నిలిచిపోయింది. రాత్రి 11.30 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాలోని నడికుడి-పొందుగుల మధ్య గూడ్స్ రైలు ఒక బోగి పట్టాలు తప్పింది. ఈ నేపథ్యంలో అధికారులు విష్ణుపురం రైల్వే స్టేషన్‌లో తిరుపతి ప్రత్యేక రైలును నిలిపివేశారు. అనంతరం రైల్వే సిబ్బంది పట్టాలు, గూడ్స్‌కు మరమ్మతు చేయడంతో ప్రత్యేక రైలు స్టేషన్ నుంచి బయలుదేరింది సుమారు గంటన్నరపాటు అంతరాయం కలుగడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు.

## యాదాద్రి ఆలయ శిల్పకళా నైపుణ్యం అత్యద్భుతం

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు సీఎస్.రంగరాజన్



రంగరాజన్‌కు ప్రసాదం అందిస్తున్న అర్చకులు



ఆంజనేయస్వామికి హారతి ఇస్తున్న అర్చకుడు

భువనగిరి అర్బన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : పంచనారసింహుల ఆలయం శిల్పకళా నైపుణ్యంతో అత్యద్భుతంగా నిర్మించారని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు సీఎస్.రంగరాజన్ అన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని మంగళవారం ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు స్వామివారిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలమన్నారు. ధనుర్మాసంలో క్షేత్రాన్ని సందర్శించడం ఆనందకరమన్నారు.

### క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహుడికి నిత్య కల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయస్వామికి ఆలయంలో అర్చకులు వేద మంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం చేసిన అర్చకులు తమలపాకులు, సింధూ రం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు నిర్వహించి హారతి ఇచ్చారు. ప్రధానాలయంలో స్వయంభువులను సుప్రభాత సేవలతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు, ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలను పాంచారాత్రాగమశాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయంల పర్వతవర్థిని రామలింగేశ్వర స్వామికి ముఖ మండపంలోని స్ఫటిక మూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం శైవాగమన పద్ధతిలో కొనసాగాయి. పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 31,61,682 ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. కాగా, ఆలయంలో ధనుర్మాసోత్సవాలు 23వ రోజుకు చేరాయి. గోదాదేవి అమ్మవారి అభీష్టాన్ని గోపికలకు వివరించిన పాశురం పండితులు పఠించారు. ఉత్తర తిరువీధిలో ఏకాదశి వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి.

## వైభవంగా ముగిసిన క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు



చర్చిలో మరియమాత విగ్రహం ఎదుట కొవ్వొత్తులు వెలిగిస్తున్న భక్తులు

కేతేపల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి):నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కొవ్వొత్తుల మొక్కులు, మేరీమాత ప్రదర్శనను మంగళవారం సాయంత్రం భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా కేతేపల్లితో పాటు పరిసర చీకటిగూడెం, కొర్లపహాడ్, కొత్తపేట గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆటోలు, ట్రాక్టర్లలో కులమతాలకు అతీతంగా తరలి వచ్చి మరియమాత విగ్రహం ఎదుట కొవ్వొ త్తులు వెలిగించి మొక్కులు చెల్లించారు. వెలిగించిన కొవ్వొత్తులను పట్టుకుని కేతేపల్లి లోని ప్రధాన వీధుల్లో పాటలు పాడుతూ డప్పు చప్పుళ్ల మధ్య ప్రదర్శ నగా చర్చి వద్దకు వచ్చారు. ఏసుక్రీస్తు, మరియమాతకు కొవ్వొత్తులు సమర్పించి పాదర్ల ఆశీర్వాదం పొందారు. చర్చి పాదర్ మాదాను ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో చర్చి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరల్డ్ పవర్ లిఫ్టింగ్‌లో అమృత్‌సింగ్‌కు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి



అమృత్‌సింగ్‌ను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ స్పోర్ట్స్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): న్యూఢిల్లీలోని నోయిడాలో ఇటీవల నిర్వహించిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్‌లో ఓపెన్ కేటగిరి 245 కిలోల విభాగం పోటీల్లో నల్లగొండ స్టేట్ బ్యాంకు ఇండియా ఏఎంసీ బ్యాంకు మేనేజర్ సాగర్ అమృత్‌సింగ్ మెడల్ సాధించారు.మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని అమృత్‌సితతంగ్ కలిశారు. జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన అమృతసింగ్‌ను అభినందించారు.

## ఫొటోగ్రాఫర్ సంజీవకు జాతీయ అవార్డు



అవార్డు స్వీకరిస్తున్న సంజీవ

రామన్నపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లం కి గ్రామానికి చెందిన ఫొటో గ్రాఫర్ కాల్రేగు సంజీవకు జాతీయ అవార్డు లభించింది. ఒడిషా రాష్ట్రంలో ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహించిన 7వ హుస్సేన్‌ఖాన్ జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో అదే రాష్ట్ర గిరిజన జాతికి చెందిన బొండా తెగ సంప్రదాయ వేష, దారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలను తెలిపే ఫొటోప్రదర్శనకు జాతీయ అవార్డు లభించింది. సంజీవకు అవార్డును నిర్వాహకులు హుస్సేన్‌ఖాన్, ఎఫ్ఆర్ బీఎస్, ఎఫ్ఐసీ ప్రతినిధులు అందజేశారు.

## నేడు భూదాన్‌పోచంపల్లికి అధికారుల బృందం

భూదాన్‌పోచంపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిలో జరుగుతున్న ఎన్‌సీడీ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు న్యూఢిల్లీ నుంచి నేషనల్ హెల్త్ మిషన్ ఐఏఎస్ అధికారుల బృందం రానుందని భూదాన్‌పోచంపల్లి మండల వైద్యాధికారి శ్రీవాణి తెలిపారు. మండల ంలోని భూదాన్‌పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముక్తాపూర్‌లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో జరుగుతున్న ఎన్‌సీడీ - నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అమలు తీరును పరిశీలించేందుకు అధికారుల బృందం వస్తోందని ఆమె తెలిపారు.

## ఉన్నత ప్రమాణాలతో బోధన అందించాలి



నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపకులతో సమీక్షిస్తున్న బీవోఐ జాయింట్ సెక్రటరీ భీంసింగ్

నార్కట్‌పల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన బోధన అందించి ఉత్తమ ఫలితాలను సాధించాలని కాలేజీ అధ్యాపకులకు ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ సెక్రటరీ భీంసింగ్ సూచించారు. మంగళవారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మం డల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించి కాలేజి ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. కాలేజీ ఆవరణ, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య, మొదటి విద్యా సంవత్సరంలో సాధించిన పరీక్షా ఫలితాలు, బోధనలో ఉన్న గ్రూపులు, రికార్డుల నిర్వహణను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వార్షిక పరీక్షలకు ఇంకా 90 రోజులే సమయం ఉన్నందున విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడానికి రూపొందించిన ప్రణాళికను తెలుసుకుని తగు సూచనలు చేశారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారెదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా కాలేజీ గతేడాది విద్యాసంవత్సరంలో ప్రారంభమై రెండో విద్యా సంవత్సరానికి చేరుకుందని అయినప్పటికినీ నేటికి కాలేజీకి ఫర్నీచర్ ఇవ్వలేదని, సొంత భవనం మంజూరు చేయలేదని, అద్దె భవనంలో నిర్వహిస్తున్నా నేటికీ అద్దె కూడా నిర్ధారించలేదు, చెల్లించలేదని కాలేజీ ప్రిన్సిపాల్ మహ్మద్ ఇస్మాయిల్ బీఓఐ జాయింట్ సెక్రటరీ భీంసింగ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలను ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాగా భీంసింగ్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి దస్రూనాయక్ ఉన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు రిమాండ్

కోదాడ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చోరీలు చేస్తున్న నలుగురు దొంగలను సూర్యాపేట జిల్లా మునగాల పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. నిందితుల నంచి రూ14లక్షల విలువైన 19 తులాల బంగారు ఆభరణాలు, చేతి గడియారం, రెండు పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. కోదాడలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. మునగాల మండలం మొద్దులచెరువు గ్రామ స్టేజి సమీపంలో జాతీయ రహదారి 65పై వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో సూర్యాపేట నుంచి కోదాడ వైపు వెళుతున్న లారీ తనిఖీ చేయగా లారీలో డ్రైవర్ పక్కన నలుగురు వ్యక్తులు కూర్చొని ప్రయాణిస్తున్నారు. అనుమానంగా ఉన్న వారిని అదుపులోకి తీసుకుని బ్యాగ్ తనిఖీ చేసి బంగారు ఆభరణాలు, రెండు పురాతన విగ్రహాలు, వాచ్‌ని స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన దర్యాప్తులో ఏపీ, తెలంగాణలో పలు ప్రాంతాల్లో చోరీలు చేసినట్లు నిందితులు షేక్ బాబావలి(ఏపీలోని గుంటూరు జిల్లా కారంపూడి), వడ్డే పవన్‌కుమార్ (తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్ పట్టణం), సరికొండ మహేష్ (మహబూబ్‌నగర్‌లోని రుద్రారం), పూర లింగయ్య(నల్లగొండ జిల్లాలోని కేతేపల్లి గ్రామం). అంగీకరించారు. ఈ నలుగురినీ అరెస్టు చేసి, కేసు నమోదు చేసి, కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. నిందితులపై గతంలో పలు కేసులు ఉన్నా యని, జైలుకు కూడా వెళ్లి వచ్చినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో మునగాల సీఐ ఎం శివకుమార్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, కానిస్టేబుళ్లు వెంకన్న, శ్రీనివాసు, గురుస్వామి, మల్లేశ్, ఆనంద్, సతీష్‌లు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా మణికంఠ



భువనగిరి టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఏబీవీపీ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా, ఆ సంఘం అనుబంధ విభాగం స్టూడెంట్స్ ఫర్ డెవలప్‌మెంట్ (ఎస్ఎఫ్‌డీ) రాష్ట్ర కన్వీనర్‌గా భువనగిరి పట్టణానికి చెందిన సుర్వి మణికంఠను నియ మించారు. ఈ మేరకు ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నక్క జానారెడ్డి నియామక ఉత్తర్వులను మంగళవారం జారీ చేశారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా ఉన్న ఆయన రెండోసారి కూడా కొనసాగుతుండగా, నూతనంగా ఎస్ఎఫ్‌డీ రాష్ట్ర కన్వీనర్‌గా నియమించారు.

# అతని పేరు చెబితే.. హడల్ !

(5వపేజీ తరువాయి)

ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు గైడ్‌లైన్స్ ప్రకారం ఇస్తూనే ఉంటామని దీనిపై తమని బెదిరించి మధ్యవర్తుల ద్వారా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని సదరు ఉద్యోగులు గగ్గోలు పెడుతున్నారు.

### ● బెదిరింపుల్లో మచ్చుకు కొన్ని..

వ్యవసాయశాఖ కమిషనరేట్‌లో పనిచేసే ఒక సెక్షన్ ఉద్యోగి, జిల్లాల్లోని వ్యవసాయశాఖ అధికారులు, ఉద్యోగులతో పని నిమిత్తం వాట్సప్‌లో సమాచార మార్పిడి, ఇతర సంభాషణ చేయగా, ఆ వాట్సప్ చాటింగ్‌లలో ఒక ఉద్యోగితో చేసిన చాటింగ్‌కి సంబంధించిన స్ర్కీన్‌షాట్లను సంపాదించిన ఈ వ్యక్తి సదరు కమిషనరేట్ ఉద్యోగిని బెదిరించి, డబ్బు వసూలు చేయడమే కాకుండా ఇప్పుడు తనకు ఏ అవసరమున్నా కమిషనరేట్‌లో ఈ ఉద్యోగిని అడ్డంపెట్టుకొని పనులు చేయించుకుంటున్నాడు. ఇతని చేతిలో సదరు ఉద్యోగి కీలుబొమ్మలా మారిపోయారని ఉద్యోగుల్లో చర్చ సాగుతుంటే, సదరు ఉద్యోగి సైతం ఏం చేయలేని పరిస్థితి ఎదుర్కొంటున్నానని వాపోతున్నారు.

### వణుకుతున్న ఏఈవోలు, ఏవోలు

ఏవోలు, ఏఈవోలని సైతం వదలని ఈ వ్యక్తి తన బృందం ద్వారా ఏఈవోలు పనిచేయడం లేదని, ఫీల్డ్‌లో ఉండడం లేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని చెబుతున్నారు. ఫీల్డ్‌లో ఉంటే ఫొటోలు తనకు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారని, అధికారుల నోటీస్‌లో ఉన్న తర్వాతే తాము ధాన్యం కొనుగోళ్లకైనా, మీటింగులకైనా, ఇతర పనులేవైనా నిర్వహిస్తామని తమ వ్యక్తిగత విషయాలను అడిగి బెదిరింపులకు పాల్పడుతూ, రూ.40 వేలు, రూ.50వేలు అడుగుతూ సతాయిస్తున్నారని వాపోతున్నారు. వీరి ఒత్తిళ్లు, దరఖాస్తులతో ఉన్నతాధికారుల హెచ్చరికలకు భయపడి కొందరు ఏఈవోలు మధ్యవర్తుల ద్వారా డబ్బులిచ్చినట్లు పేర్కొన్నారు. తమ వ్యక్తిగత విషయాలు సర్వీస్ విషయాలను సైతం అడ్డంపెట్టుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారని, హెచ్ఆర్, వెహికిల్ అలవెన్స్, వాహనాల కిరాయిల వంటి వివరాలు అడుగడమే కాకుండా తమ లోన్లు, ఇతర వ్యవహారాల గురించి కూడా దరఖాస్తుల్లో అడుగుతున్నారని వాపోతున్నారు. ఈవ్యక్తి తాజాగా ఒక ఏవోపై 40కిపైగా ప్రశ్నలతో దరఖాస్తు చేశారని, రైతుబంధు క్లెయిమ్ విషయంలో డబుల్ డాక్యుమెంట్ చేయించి సక్రమంగా లేకున్నా ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని వాపోతున్నారు. మరోవైపున మధ్యవర్తి ద్వారా సెటిల్‌మెంట్‌కు రాయబారం పంపారని, దీంతో తాము ఇబ్బందిపడుతున్నామని సదరు ఏవో, ఏఈవోలు వాపోతున్నారు. ఇంకో ఏవో సైతం ఇతని ఒత్తిళ్లకు తట్టుకోలేక ముడుపులిచ్చేశారని, తనకు సంబంధం లేకపోయినా, ఎలాంటి అక్రమానికి పాల్పడకపోయినా తన కుటుంబాన్ని కార్నర్ చేయడంతో వాళ్లని ఇబ్బంది పెట్టలేక ఇతనికి ముడుపులిచ్చి వదిలించుకున్నారని చెబుతున్నారు. మొత్తంగా వ్యవసాయశాఖను నీడలా వెంటాడుతున్న ఈ వ్యక్తిని కట్టడి చేయాలని, తమకు ఇతని బెదిరింపుల నుంచి ఉపశమనం కల్పించాలని ఉద్యోగులు, అధికారులు వేడుకుంటున్నారు. చట్టపరంగా తాము తప్పు చేస్తే, అవకతవకలకు పాల్పడితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చని, అంతేతప్ప ఇలా వసూళ్లకు పాల్పడితే ఎలా అని ఉద్యోగులు మదనపడుతున్నారు.

# మ్యాన్‌హోల్స్, డ్రైనేజీ గుంతల గండం

» అసంపూర్తి పనులు అవస్థలు » రోజుల తరబడి కొనసాగుతున్న పనులు » రాకపోకలకు ఇబ్బంది.. తరుచూ ప్రమాదాలు



గుంతలో పడిన ద్విచక్ర వాహనం(ఫైల్)

నల్లగొండ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని 19వ వార్డు(శ్రీనగర్ కాలనీ)లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు రోజుల తరబడి కొనసాగుతున్నాయి. పనులు అసంపూర్తిగా వదిలేస్తుండ డంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీ పైపులైన్‌లతో పాటు మ్యాన్‌హోల్స్‌ను సకాలంలో ఏర్పాటు చేయకుండా గుంతలను మట్టితో పూడ్చకుండా వదిలివేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఒకరు బైక్‌పై తన కుటుంబసభ్యులతో కలిసి వెళ్తుండగా శ్రీనగర్‌కాలనీలో డ్రైనేజీ మ్యాన్‌హోల్ గుంతలో పక్క నుంచి దాటి వెళ్లే ప్రయత్నంలో అదుపు తప్పి పడిపోయాడు. ఆయనతో పాటు కుటుంబసభ్యులకు గాయాలైనట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సంఘటన జరిగిన తర్వాత కూడా సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు స్పందించకపోవడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆయా వార్డులోని వివిధ కాలనీల్లో నివాసం ఉండే వారు ఇళ్లకు చేరుకోవాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ వీధిలోకి వెళ్లినా గుంతలు తీసి పనులు అసంపూర్తిగా వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు ఆ కాలనీలో నుంచి వెళ్లాలంటే ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పాదాచారులకు నడవడానికి ఇబ్బందులు తప్పడం లేదు.

**నల్లా కనెక్షన్ల కోసం ఎదురు చూపులు**

19వ వార్డులో పలు వీధుల్లో కొత్తగా ఇళ్లు నిర్మించుకుంటున్న వారు నల్లా కనెక్షన్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇంటి నిర్మాణం అనుమతి కోసం మునిసిపాలిటీకి వేలాది రూపాయలు చెల్లించి, లక్షలాది రూపాయలతో ఇల్లు నిర్మించుకుంటే కనీసం కృష్ణా జలాలు తాగుదామంటే నోచుకోలేక పోతున్నామని యజమానులు వాపోతున్నారు. నల్లా కనెక్షన్ లేక మంచినీటిని కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వార్డులో కాలనీ శివారులో కొత్తగా ఇళ్లు నిర్మించుకున్న వారికి కూడా ఈ సమస్యలు తప్పడం లేదు. ఇసుక ట్రాక్టర్లు తిరగడంతో కూడా ఆయా వార్డులో రోడ్లు ధ్వంసమవుతున్నట్లు సమాచారం. మట్టి రోడ్ల స్థానంలో సీసీరోడ్లు వేయాలని, సీసీరోడ్లు దెబ్బతిన్నకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.





**గుంతలు పూడ్చి ఇబ్బందులు తొలగించాలి**



వార్డులో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉండడంతో పాటు మ్యాన్‌హోల్స్ కోసం తీసిన గుంతలను పూడ్చకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. డ్రైనేజీ కోసం తీసిన కాలువల్లో త్వరగా పైపులు వేసి పూడ్చివేయాలి. కొత్త ఇళ్లకు వెంటనే నల్లా కనెక్షన్ ఇచ్చి ఆ ఇంటి యజమానుల తాగునీటి సమస్యను పరిష్కరించాలి.

- ఆకునూరి సత్యనారాయణ, శ్రీనగర్‌కాలనీవాసి.

**డ్రైనేజీ పనులు వేగంగా చేపడుతున్నాం**

నల్లగొండ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నాం. మ్యాన్‌హోల్స్‌పై మూతలు అందుబాటులో లేకపోవడంతో కౌన్సిల్‌లో తీర్మానించాం. మ్యాన్‌హోల్స్ మూతలు రాగానే ఆయా కాలనీల్లో మూతలు ఏర్పాటు చేసి గుంతలను పూడుస్తాం. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటాం.

- సయ్యద్ ముసాబ్ అహ్మద్, మునిసిపల్ కమిషనర్.

## సుప్రీంకోర్టు తీర్పునకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

నల్లగొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన అనుకూల తీర్పునకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. స్థానిక రెవెన్యూ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వర్గీకరణపై అన్ని రాష్ట్రాలకంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందన్నారు. మంద కృష్ణమాదిగ తలపెట్టిన వెయ్యి గొంతులు-లక్ష డప్పులుఅనే కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో చేయాలని కాని హైదరాబాద్‌లో కాదని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇచ్చిన పిలుపుతో ఎస్సీ వర్గీకరణకు మాదిగలు నష్టపోతారన్నారు. సమావేశంలో నాయకులు కురుపాటి సుదర్శన్, పరమేష్, చంద్రశేఖర్, పరుశరాం, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

## టీజీబ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

నాంపల్లి జనవరి 7 ఆంధ్రజ్యోతి): తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలని బ్యాంక్ మేనేజర్ మహాలక్ష్మి కోరారు. మంగళవారం స్థానికంగా మాట్లాడారు. యూపీఐ(ఫోన్ పే, గుగూల్ పే)పని చేయడం లేదని ఖాతాదారులు ఆందోళన చెందవద్దన్నారు. ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌గా ఉన్న ఏటీఎం కార్డులు పని చేయవని, బ్యాంక్‌కు వస్తే కొత్త ఏటీఎం కార్డులు అందజేస్తామని తెలిపారు. ఐఎఫ్‌సీ కోడ్ మరినందున ఖాతాదారులు పాస్‌పుస్తకంతో బ్యాంక్‌కు వస్తే ప్రింట్ వేసి ఇస్తామని తెలిపారు.

**ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ**

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

● కృష్ణారెడ్డి ఎస్ఐ, మర్రిగూడ



సైబర్ నేరగాళ్ల చేతిలో ప్రజలు మోసపోకుండా వారికి అవగాహన కల్పిస్తున్నామని ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి మీ అకౌంట్‌కు ఓటీపీ వస్తుందని ఓటీపీ చెప్పాలని అడిగితే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని సూచించారు. మంగళవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

● మర్రిగూడ- ఆంధ్రజ్యోతి

**ఆంధ్రజ్యోతి :** సైబర్ నేరగాళ్ల చేతిలో ప్రజలు మోసపోకుండా ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

**ఎస్ఐ :** ప్రస్తుతం నేరగాళ్ల ఆగడాలు ఎక్కువ అవుతున్నందున గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీకు అకౌంట్ క్లోజ్ అయింది. ఓటీపీ నెంబర్ వస్తుందని చెప్పుతుంటారు. అలాంటి ఫోన్‌లకు మోసపోవద్దు. ఓటీపీ నెంబర్ చెప్పొద్దని అవగాహన కల్పిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి :** మండలంలో సైబర్ నేరాళ్లు పెరిగియా, తగ్గాయా?

**ఎస్ఐ :** ప్రస్తుతం మండలంలో సైబర్ నేరాలు పెరగలేదు. మోసపోకుండా ప్రజల్లో అవగాహన వచ్చింది.

**ఆంధ్రజ్యోతి:** గ్రామ పోలీస్ వ్యవస్థ ఏ విధంగా పని చేస్తోంది. బాధితుల సమస్యలు పరిష్కరిస్తున్నారా?

**ఎస్ఐ :** గ్రామ పోలీస్ వ్యవస్థ సక్రమంగా పని చేస్తోంది. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు తీసుకొని పరిష్కరిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి :** గ్రామంలో ఫ్రెండ్లీ పోలీస్ ఏ విధంగా పనిచేస్తుంది?

**ఎస్ఐ :** గతంలో సిబ్బంది కొరత ఉన్నందున పోలీసులు ప్రజల్లోకి వెళ్లలేకపోయారు. ఇప్పుడు సిబ్బంది కొరత తీరింది. గ్రామాల్లో ఎలాంటి సమస్య జఠిలం కాకుండా ప్రజల్లో మమేకమై పోలీసులు ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరిస్తున్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నాం.

## రేణుకాఎల్లమ్మ ఆలయ చైర్మన్‌గా వెంకట్‌రెడ్డి



చీదేటి వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కనగల్, జనవరి 7:(ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకాఎల్లమ్మ ఆలయ చైర్మన్‌గా మంచినీళ్లబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ చీదేటి వెంకట్‌రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. చీదేటి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు దేప కరుణాకర్‌రెడ్డి, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్టీఏ సభ్యుడు కూసుకుంట్ల రాజారెడ్డి, రమణారెడ్డి, మార్కెట్ చైర్మన్ జే. రమేష్ తదితరులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయం వద్ద భక్తులకు మెరుగైన వసతులను కల్పించాలని మంత్రి సూచించారు. ఈ నెల 10వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

గట్టుప్పల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బియ్యం రాక వంట చేసే సమయంలో అన్నం ముద్దఅవుతుందన్నారు. బియ్యం ఉడకకపోవడంతో విద్యార్థులు ఆ భోజనాన్ని తిని అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పసుపుల ఏడుకొండల్, పసుపుల నవీన్, ధారంగుల బుజ్జయ్య, రవి పాల్గొన్నారు.

## వెల్మకన్నెకు నిధులు కేటాయించాలి



ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన వెల్మకన్నె గ్రామస్థులు

గట్టుప్పల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు కోరారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని సోమవారం కలిశారు. గ్రామానికి అన్ని వసతులతో పాటు గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేస్తానని ఎమ్మెలే హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు కార్యకర్తలంతా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్, నాయకులు టేకుమట్ల శ్రీరాములు, రావుల రమేష్, పాపయ్య, యాదయ్య, నగేష్, మల్లేష్, గాలయ్య, నవీన్‌కుమార్, చింటు, అబ్దుల్, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం అభినందనీయం

నల్లగొండ కల్చరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): అయ్యప్పస్వామి దీక్ష స్వాములు, శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ అభినందనీయమని ఆలయ కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి అన్నారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పానగల్‌లోని ఛాయ సోమేశ్వర ఆలయంలో అయ్యప్ప దీక్ష స్వాములకు, శివ స్వాములకు భక్తులకు దేవతా వృక్షాల కింద వన భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రవికాంత్‌రెడ్డి, శశికాంత్‌రెడ్డి, స్రవంతి, నాగార్జున్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, స్నేహితారెడ్డి, హరీష్, అర్చక స్వాములు అజయ్, ఉదయ్, రుద్రసేనా సభ్యులు వెంకట్, కాసర్ల శేఖర్‌రెడ్డి, హరిబాబు, సోమ శేఖర్, తిరుమల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాజీమంత్రి హరీశ్‌రావును కలిసిన నాయకులు

కట్టంగూరు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మాజీమంత్రి హరీశ్‌రావును మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరాం, నాయకులు పెద్ది బాలనర్సింహ, చెవుగోని జనార్దన్, పోగుల నర్సింహ, నోముల వెంకటేశ్వర్లు, అంతటి శ్రీను, ఎరుకల తిరుమలేష్, ఎరుకల శ్రీను, పోగుల అంజయ్య, అంతటి నగేష్, కల్లెం నాగేశ్వర్‌రావు, చెవుగోని సైదులు ఉన్నారు.



మాజీమంత్రి హరీశ్‌రావును కలిసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి తదితరులు

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు : వీరేశం



నకిరేకల్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్‌హౌస్ నిర్మాణాలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మునిసిపల్ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు, నాయకులు గాదగోని కొండయ్య, గాజుల సుకన్య శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఉగ్గిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**సమస్యలు పరిష్కరించాలి**

చిట్యాలరూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): తమ గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని గుండ్రాపల్లి గ్రామ సీపీఐ నాయకులు కోరారు. సీపీఐ నాయకులు మంగళవారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. .రహదారికి ఇరువైపులా సర్వీస్‌రోడ్డును పొడగించాలని, రహదారికి ఇరువైపులా డ్రైనేజీని నిర్మించాలని, వాహనాలు వెళ్లేందుకు వెహికిల్ అండర్ పాస్‌ను ఏర్పాటు చేయించాలని కోరారు. గ్రామస్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు బస్‌షెల్టర్లను ఏర్పాటు చేయించాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను పూర్తి చేయించి అర్హులైన వారికి ఇవ్వాలని, పింఛన్లు మంజూరు చేయించాలని, అస్తవ్యస్తంగా ఉన్న గుండ్రాంపల్లి-వెల్లంకి వెళ్లే రోడ్డు గుంతలు పూడ్చించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులు, నాయకులు జిల్లా సత్యం, కేతరాజు అంజయ్య, సీమ వెంకటేశం, పానుగుళ్ల శివ తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్లపై మంత్రి జోక్యం చేసుకోవాలి



నల్లగొండలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ రూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి) : డబుల్ బెడ్‌రూం ఇళ్లు లాటరీ ద్వారా ఎంపిక చేసి ఇచ్చే విధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి ఇవ్వాలని గడియారం సెంటర్లో చేపట్టిన రిలే నిరాహారదీక్ష మంగళవారం రెండో రోజుకు చేరింది. గత ప్రభుత్వ హయాంలో నల్లగొండలో 552 డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తియి ఏడేళ్లు అయిందన్నారు. లాటరీ ద్వారా ఎంపిక చేసి ఇప్పటి వరకూ లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండీ సలీం, నాయకులు దండెంపల్లి సత్తయ్య, హాషం, మల్లేష్, వెంటేశ్వర్లు పాల్గొన్నారు.

చిట్యాల, (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఎం శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి కోరారు. మంగళవారం చిట్యాలలో జరిగిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారీ ఐలయ్య, కందాల ప్రమీల, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, పాలడుగు నాగార్జున ఉన్నారు.

## ఎకరానికి రూ.15వేల రైతుభరోసా ఇవ్వాలి

నకిరేకల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి రూ.15వేలు రైతు భరోసా ఇవ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం జరిగిన 1వ, 4వ పార్టీ పట్టణ శాఖల సమావేశంలో మాట్లాడారు. వానాకాలం పంట సీజన్‌లో రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసాను ప్రభుత్వం ఎగ్గొట్టి, వానాకాలం పంట సీజన్ రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చెప్పడమంటే రైతులను మోసం చేయడమేనన్నారు. కార్యక్రమంలో వంటెపాక కృష్ణ, సాకుంట్ల నర్సింహ, గింజల లక్ష్మి, నాగార్జున పాల్గొన్నారు.

## మన్‌కీ బాత్ క్విజ్ పోటీల విజేతకు సన్మానం

నల్లగొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి మోదీ మన్ కీ బాత్ 116 ఎపిసోడ్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో నల్లగొండ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ నేవర్స్ నీరజకు ద్వితీయ స్థానం లభించింది. మన్‌కి బాత్ 100బుక్‌ను ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ప్రశంసాపత్రాన్ని మన్‌కి బాత్ రాష్ట్ర కన్వీనర్ కొడకంచి రమేష్ అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, పోతేపాక సాంబయ్య, బండారు ప్రసాద్, మిర్యాల వెంకటేశం పాల్గొన్నారు.

## వృద్ధురాలి ఆత్మహత్య

చిట్యాల, జనవరి 7, (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలు మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. చిట్యాలలోని వనిపాకల రోడ్డులో సామ ఎల్లమ్మ, రాంరెడ్డి దంపతులు నివాసముంటున్నారు. కుమార్తెకు వివాహం కాగా, కుమారుడు హైదరాబాద్‌లో ఉంటున్నాడు. రాంరెడ్డి మంగళవారం ఉదయం వ్యవసాయబావి వద్దకు వెళ్లి సాయంత్రం తిరిగివచ్చి చూడగా ఎల్లమ్మ(65)ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎల్లమ్మకు భర్త కుమారుడు, కుమార్తె ఉన్నారు. .

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి రూ.లక్ష జరిమానా

తిప్పర్తి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి మంగళవారం తహసీల్దార్ రూ.లక్ష జరిమానా విధించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజుపేట గ్రామానికి చెందిన సింగం సతీష్(23) గత సంవత్సరం వినాయక చవితి రోజు ఊరేగింపు సమయంలో గొడవపడి శాంతి భద్రతలకు విఘాతం కలిగించినందుకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఒక సంవత్సరం వరకు ఎలాంటి పంచాయితీలకు వెళ్లవద్దని, వెళ్లితే రూ.లక్ష జరిమానా వేస్తామని బైండోవర్ నోట్‌తో తిప్పర్తి తహసీల్దార్ ఎదుట హాజరుపర్చారు. ఆ నోటీసుపై సంతకం చేసిన సతీష్ నూతన సంవత్సరం వేడుకల్లో బైండోవర్‌ను ఉల్లంఘించి ఇతరులతో గొడవ పడడంతో అతనిపై పోలీసులు కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపరిచారు. వారంలోపు జరిమానా చెల్లించాలని ఆదేశించారు.

## బీజేపీ కార్యాలయంపై దాడికి ఖండన

కట్టంగూరు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయం వద్ద బీజేపీ కార్యకర్తలపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్నామన్నా అహంకారంతో కాంగ్రెస్ నాయకులు బీజేపీ కార్యకర్తలపై దాడి చేయడం సరికాదన్నారు.

నార్కట్‌పల్లి, (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని బీజేపీ నాయకులు పజ్జూరి వెంకట్‌రెడ్డి, మేడబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఖండించారు. పార్టీల కార్యాలయాలపై దాడులు హేయమైన చర్య అన్నారు.

చిట్యాలరూరల్, (ఆంధ్రజ్యోతి): బీజేపీ కార్యాలయంపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలని ఆ పార్టీ నాయకుడు అంశల అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు గాయపడ్డారని తెలిపారు.

నాంపల్లి, (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం అప్రజాస్వామికమని బీజేవైఎం నాయకులు పొనగంటి మహేష్, నాంపల్లి సతీష్ అన్నారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## పత్తి కొనుగోలు చేయాలి

మునుగోడు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు మునుగోడులోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ముందస్తు సమాచారం లేకుండా సీసీఐ కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం సరైంది కాదన్నారు. రైతులు రోడ్డుపై బైఠాయించడంతో మునుగోడు- చౌటుప్పల్ రహదారిపై కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్ఐ ఇరుగు రవి అక్కడికి చేరుకొని రైతులకు సర్ధిచెప్పి ఆందోళనను విరమింపచేశారు. తహసీల్దార్ నరేందర్ పత్తికొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు.

### చెరువుల్లో చేపలు పెంచుకునే హక్కు కల్పించాలి

మర్రిగూడ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): రజకులకు చెరువుల్లో చేపలు పెంచుకునే హక్కు కల్పించాలని ఫిషర్‌మెన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య అన్నారు. మంగళవారం రజక ఫిషర్ మెన్ సొసైటీ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులకు చెరువులల్లో చేపలు పెంచుకోవడానికి 343జీవో ప్రకారం హక్కు కల్పించాలన్నారు. ఈ నెల 29న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రజక, ఫిషర్ మెన్ ఆధ్వర్యంలో నిర్వహించే సభకు ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహేష్, యాదగిరి, సిలివేరు యాదయ్య, పుప్పాల ఆది, పుప్పాల రాజు ఉన్నారు.

### సునీల్‌కు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ అవార్డు



శాలిగౌరారం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడ్లూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు. హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగరాయగాన సభ ఆడిటోరియంలో కేంద్ర మాజీమంత్రి వేణుగోపాలచారి, ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ ప్రతాని రామకృష్ణ నుంచి సునీల్ అవార్డు అందుకున్నారు.

### 'ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి'

మర్రిగూడ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): త్వరలో ఏర్పాటు చేయనున్న క్యాబినెట్ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య కోరారు. మర్రిగూడలో విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతూ ప్రజా సమస్యల కోసం పరిష్కారిస్తున్నారన్నారు. సమావేశంలో బాలయ్య, అజిత్‌రెడ్డి, శ్రీనివాస్, రేవంత్, బండి హనుమంత్ ఉన్నారు.

### ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కనగల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి) ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సెంకడరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల శివన్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. పీఆర్సీ అమలుతో పాటు పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### హమాలీ కార్మికుల సమ్మె విరమణ

నల్లగొండ రూరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పెంచిన కూలి రేట్ల జీవో విడుదల చేయాలని చేపట్టి హమాలీ కార్మికుల సమ్మెను విరమిస్తున్నట్లు హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో పౌర సరఫరాశాఖ మంత్రితో సీపీఐ నేతల చర్చలు సఫలం కావడంతో మంగళవారం సమ్మె విరమిస్తున్న తెలిపారు.

### విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నార్కట్‌పల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌడంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ గురుకుల స్టడీ మెటీరియల్‌ను మంగళవారం అందజేశారు. వచ్చేనెల 23న ప్రభుత్వం గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశ పరీక్షలకు స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అలుగుబెల్లి శ్రీలత, రమణభార్గవ్ ఉన్నారు.

### మాజీమంత్రి కేటీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి తీరు బాధాకరం

నల్లగొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మాజీమంత్రి కేటీఆర్ పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని సామాజిక కార్యకర్త పొనుగోటి చొక్కారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం కేటీఆర్‌పై సుప్రీంకోర్టులో కేవిట్ వేయడం విచారకరమని ఇది పౌరుల న్యాయ హక్కును కాలరాయడమేనని పేర్కొన్నారు.

### నేరడ ఆలయంలో 23వ పాశురం పారాయణం

చిట్యాలరూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని నేరడలో సీతారామాంజనేయస్వామి దేవాలయంలో. 44వ మార్గళి ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం 23వ రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు దేవాలయంలో తిరుప్పావై ద్రావిడ ప్రబంధ 23వ పాశురంను పారాయణం గావించి మంగళనీరాజనాలు సమర్పించారు. 44వ మార్గళి ధనుర్మాసోత్సవాల పూజల సందర్భంగా భక్తులు దేవాలయంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

**హెల్ప్‌లైన్ నంబర్లు**

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

**చికెన్ ధరలు**

గుడ్డు డజన్ ధర : 72

| జిల్లా | లైవ్ | డ్రెస్ | స్కిన్‌లెస్ |
|---|---|---|---|
| యాదాద్రి | రూ.136 | 220 | 240 |
| సూర్యాపేట | రూ.125 | 180 | 210 |
| నల్లగొండ | రూ.130 | 180 | 200 |

ఉష్ణోగ్రత గరిష్ఠం 27.0 । కనిష్ఠం 15.8

## కూర లేదు.. కారమే.. ఇష్టమైతే తినండి

» అల్పాహారం సమయంలో అన్నంతో పాటు కారం » ఎంజీయూలో ఘటన



మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం కృష్ణవేణి బ్లాక్‌లో మెస్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగుతున్న విద్యార్థినులు

నల్లగొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): అల్పాహారం సమయంలో అన్నం పెట్టి కూరకు బదులుగా కారంతో తినమనడంతో ఎంజీయూ విద్యార్థినులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మెస్ మెనూ అమలులో నిర్లక్ష్యంపై హాస్టల్ మెస్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగి సంబంధిత వీడియోలు సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో విషయం వెలుగుచూసింది. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రం శివారు అన్నెపర్తి సమీపంలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం(ఎంజీయూ) కృష్ణవేణి బ్లాక్‌లో ఈ సంఘటన జరిగింది. విద్యార్థినులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎంజీయూలోని కృష్ణవేణి బ్లాక్‌లో 600మంది పీజీ, బీటెక్ విద్యార్థినులున్నారు. విద్యార్థినుల భాగస్వామ్యంతో హాస్టల్‌లో మెనూ అమలవుతోంది. మంగళవారం ఉదయం విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా అల్పాహారం తయారు చేయాల్సి ఉండగా, కొంతమందికి బోండాలు వడ్డించారు. కొద్దిసేపటికి అన్నం సిద్ధంకాగా, తినేందుకు ప్లేట్లతో వచ్చిన విద్యార్థినులు కూర వడ్డించాలని కోరటంతో ఉప్పు, కారం పెట్టి ఇష్టం ఉంటే తినండి అంటూ నిర్వాహకులు చెప్పటంతో విద్యార్థినులు విస్తుపోయారు. దీంతో కొంతమంది విద్యార్థినులు అరగంట పాటు ఆందోళన చేయగా, విశ్వవిద్యాలయం హాస్టల్ డైరెక్టర్ దోమల రమేష్ అక్కడికి వచ్చి పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. ఈ ఘటన అనంతరం కొంతమంది విద్యార్థినులు బోండాలు తినగా, మిగిలినవారు అక్కడినుంచి వెళ్లిపోయారు.

**మెనూ బాగానే ఉందని విద్యార్థినుల వీడియో**

విశ్వవిద్యాలయం హాస్టల్ మెస్‌లో మెనూ సరిగానే అమలవుతోందని కొంతమంది విద్యార్థినులు ఓ వీడియో విడుదల చేశారు. సంఘటన జరిగిన కొద్దిసేపటి అనంతరం వార్డెన్ల సమక్షంలో పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ మెనూ అమలులో ఎటువంటి ఇబ్బంది లేదని ఆ వీడియోలో పేర్కొన్నారు.

**అడగటంతోనే కారం అందుబాటులో ఉంచాం: రమేష్, హాస్టల్ డైరెక్టర్**

విశ్వవిద్యాలయంలో మెస్ మెనూపై అసత్య ప్రచారం తగదని హాస్టల్ డైరెక్టర్ దోమల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే తనతో పాటు డిప్యూటీ డైరెక్టర్ సాంబార్ కళ్యాణి, వార్డెన్లు రాజేశ్వరి, జ్యోతితో కలిసి వసతి గృహానికి వెళ్లి పరిశీలించామని తెలిపారు. బాలికల భాగస్వామ్యంతోనే వారు మెచ్చిన మెనూ ప్రకారమే వడ్డిస్తున్నట్లు తెలిపారు. ఉదయం అల్పాహారంగా బోండాలు ఇవ్వగా,కొందరు విద్యార్థినులు తమ కుటుంబసభ్యులు అయ్యప్ప దీక్షలో ఉండటంతో స్వచ్ఛందంగా దూరంగా ఉంటున్నామని చెప్పారన్నారు. వారి కోరిక మేరకు కారం అందుబాటులో ఉంచినట్లు వివరించారు. బీటెక్ విద్యార్థినులకు పరీక్షలు జరుగుతున్న సందర్భంగా వారి కోసం సిద్ధం చేసిన అన్నంలో కొందరు విద్యార్థులు ఇష్ట ప్రకారమే కారంతో తిన్నారని పేర్కొన్నారు.

## అతని పేరు చెబితే.. హడల్!

ఆంధ్రజ్యోతి నిఘా



అతని పేరు చెబితే వ్యవసాయశాఖ ఉద్యోగులు, అధికారులు ఉలిక్కిపడుతున్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే ఏఈవోలు మొదలుకొని డివిజన్, జిల్లాస్థాయి ఉద్యోగులు, అధికారులే కాదు కమిషనరేట్‌లో పనిచేసే ఉద్యోగులు సైతం అతని పేరు చెబితే వణికిపోతున్నారు. సమాచార హక్కు చట్టాన్ని అడ్డంపెట్టుకొని దరఖాస్తులు పెట్టిస్తూ, భారీగా వసూళ్లకు పాల్పడుతున్నాడని సదరు ఉద్యోగులు, అధికారులు వాపోతున్నారు.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)

సమాచార హక్కుచట్టం కింద తమని ఏ సమాచారమడిగినా ఇస్తామని, అవతవకలకు పాల్పడితే వెల్లడి చేయవచ్చని వ్యవసాయ శాఖలోని అధికారులు పేర్కొంటున్నారు. అదే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవచ్చని, కానీ సదరు వ్యక్తి మాత్రం దరఖాస్తులు పెట్టించి ఆతర్వాత ఉపసంహరించుకుంటానని, సెటిల్‌మెంట్లు చేసుకోవాలని రాయబారాలు చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని ఉద్యోగులు, అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయాన్ని బహిరంగంగా చెప్పుకోలేకపోతున్నామని, అలాగని అతను ఆశించినరీతిలో ముడుపులు కూడా ఇవ్వలేకపోతున్నామని బాధపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఒక రాజకీయపార్టీలో సామాన్యకార్యకర్తగా కొనసాగే ఈ వ్యక్తి సాగిస్తున్న బెదిరింపుల దందాతో వ్యవసాయశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులకు తలనొప్పిగా మారింది.

» ఆర్టీఐ దరఖాస్తుల పేరుతో వసూళ్లు

» సమాచారం వెల్లడించకుండా సెటిల్‌మెంట్లకు తెగబడుతున్న అక్రమార్కులు

» కట్టడి చేయాలని వేడుకుంటున్న ఉద్యోగులు

**ఏడీఏకి ముప్పుతిప్పలు**

ఉమ్మడి జిల్లాకు చెందిన ఒక ఏడీఏని బెదిరింపులకు పాల్పడుతున్న ఈ వ్యక్తి.. అతను పనిచేసిన అన్ని డివిజన్లలో పనిచేసిన కాలమంతటికీ సంబంధించిన సమస్త వివరాలు అడుగుతాడు. ఏడీ, ఏవోల వాహన అలవెన్స్‌లు, ట్రావెలింగ్ బిల్లులు, కార్ల బిల్లులు, మీటర్ రీడింగులు, సంబంధిత డివిజన్లలోని ఏఈవోలు, ఏవోలు, ఇతర సిబ్బంది సంబంధించిన సర్టిఫికెట్ల జీరాక్స్‌లు, సంబంధిత అధికారి తాను పనిచేసిన చోట్ల ఎవరెవరికి ఎలాంటి మెమోలు, నోటీసులిచ్చారనే అంశాలతో సహా ఆయా డివిజన్లలో పనిచేసిన అధికారులందరి వేతనాలు, జీతభత్యాలు, హెచ్‌ఆర్ వివరాలు, హౌసింగ్ లోన్ల వివరాల వంటి వ్యక్తిగత విషయాలను సైతం దరఖాస్తుల్లో పేర్కొంటూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని సదరు అధికారులు, ఉద్యోగులు వాపోతున్నారు. రైతుబంధు లిస్టులు, పీఎంకేపై జాబితాలు, అప్‌లోడ్ వివరాలు, రిజెక్ట్ చేసిన వివరాలు, కారణాలు తెలపాలని కోరుతున్నారని, ఇదంతా..

-మిగతా 7వ పేజీలో...

**దరఖాస్తు పెట్టడం, ముడుపుల బేరం కుదుర్చుకోవడం**

నల్లగొండ జిల్లాలో ఒక ప్రధాన పట్టణానికి చెందిన ఈ వ్యక్తి ఒక రాజకీయపార్టీలో కార్యకర్తగానూ కొనసాగుతున్నాడు. వ్యవసాయశాఖలో ఒకరిద్దరు ఏఈవోలతో స్నేహంగా ఉంటూ ఆశాఖలో జరిగే రోజువారీ కార్యక్రమాలపై అవగాహన పెంచుకొని, ఆ అవగాహననే తన అక్రమ సంపాదనకు సాధనంగా వినియోగించుకుంటున్నాడు. ఏఈవోలు, ఏవోలు, ఏడీఏలు, సీనియర్‌అసిస్టెంట్ల వరకు పెద్దసంఖ్యలో ఇతని బాధితులున్నారు. తొలుత బాధితులపై సమాచార హక్కుచట్టం ద్వారా ఉద్యోగ ఉల్లంఘన, అవకతవకలున్నాయంటూ వాటి వివరాలు తెలియజేయాలని కోరుతూ సమాచార హక్కు చట్టం కింద తనకు సంబంధించిన వ్యక్తులతో దరఖాస్తు చేయిస్తారని ఆరోపణలున్నాయి. ఆతర్వాత శాఖలో తనకు సన్నిహితంగా ఉండేవారి ద్వారా సదరు బాధితులకు రాయబారం పంపి, తనతో సెటిల్‌మెంట్ చేసుకుంటే, దరఖాస్తుని ఉపసంహరింపజేస్తానని చెబుతూ వారిని ఒత్తిళ్లకు లోనుచేసి రూ.40వేల నుంచి రూ.1లక్ష వరకు వసూలు చేస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఇతను, ఇతని బృందం సమాచారహక్కుచట్టం కింద దరఖాస్తులు పెట్టడమే తప్ప ఆ సమాచారం తీసుకొని అవకతవకలపై ఒక్క సమాచారం కూడా వెల్లడి చేయలేదని, కేవలం దరఖాస్తుల ద్వారా బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేయడానికే ఆర్‌టీఐ కింద దరఖాస్తు చేస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు.

నల్లగొండ జిల్లాకు చెందిన.. రాజధానికి సమీపంలో ఉండే ఒక మండల ఏవో, ఏఈవోలు రైతుబీమా క్లెయిమ్ విషయంలో తప్పుడు డాక్యుమెంట్లు నమోదు చేశారని వారిపై సమాచారహక్కుచట్టం కింద దరఖాస్తు పెట్టించిన ఈ వ్యక్తి వారితో మధ్యవర్తి ద్వారా రాజీ కుదుర్చుకుని, మధ్యవర్తి ద్వారానే రూ.లక్ష వసూలు చేశారని పేర్కొంటున్నారు.



## మునిసిపాలిటీలకు రూ.125కోట్లు

● ఐదేళ్ల పెండింగ్ నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

● నిధుల వినియోగానికి పాలకవర్గాలకు 18 రోజులే అవకాశం

● అత్యధికంగా నల్లగొండకు రూ.28 కోట్లు ● అత్యల్పంగా నందికొండకు రూ.77,360



6

## సాగర్ డ్యామ్‌పై గుంతల పూడ్చివేతకు చర్యలు

● సాగర్ నియోజకవర్గంలోని ప్రాజెక్టులపై అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

● హాజరైన సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి

● నెల్లికల్లు ఎత్తిపోతల టెండర్ల ప్రక్రియ పూర్తికి ఆదేశాలు

7



## గ్రామాభివృద్ధికి సహకారమందిస్తా

» శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

» అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 6.5కోట్ల నిధులు మంజూరు



ఉరుమడ్లలో గుత్తా సుఖేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్థులు

చిట్యాలరూరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): తన స్వగ్రామం అభివృద్ధికి సహకారం అందిస్తానని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయించినందున గ్రామస్థులు, రైతులు హర్షం వ్యక్తంచేస్తూ మంగళవారం చిట్యాల మండలం ఉరుమడ్లలో చైర్మన్ నివాసంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకేనని, తాను ఎక్కడ ఉన్నా ఏ పదవిలో ఉన్నా కూడా పుట్టిన ఊరు బిడ్డనేనని పుట్టిన గడ్డను మరచిపోనన్నారు. స్వగ్రామ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని అంతేకాకుండా ప్రత్యేక శ్రద్ధను చూపుతానన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల నుండి చిన్నకాపర్తి పంచాయత్‌రోడ్డు, ఉరుమడ్ల, పటేల్‌కుంట చెరువు, ఉరుమడ్ల పెద్దచెరువు ట్యాంక్‌బండ్ అభివృద్ధికి రూ.6.50కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మున్ముందు కూడా అభివృద్ధి నిధులు మంజూరు చేయిస్తానన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ఇలాత్రిపాఠి**

నల్లగొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్, డైరీని కలెక్టరేట్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ప్రభుత్వం పాఠశాలలకు, విద్యా ర్థులకు అందజేస్తున్న సౌకర్యాల గురించి సమాజానికి, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. వారిని పాఠశాల నిర్వహణలో భాగస్వాములను చేయడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించవచ్చని, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు, నిలకడను సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ఏడాది జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా డీఈవో బిక్షపతి తన కార్యాలయంలో టీఆర్‌టీఎఫ్ టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి జనార్ధన్, తరాల పరమేష్‌యాదవ్, ముప్పిడి మల్లయ్య, జానకిరెడ్డి, సైదులు, జలేందర్‌రెడ్డి, సూర్యానారాయణ, వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, షమీమ్ బేగం, సునిత, రేణుక పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

## పాఠశాల అభివృద్ధికి సహకారం ఆనందంగా ఉంది

**విశ్రాంత ఐజీ మురళి**

నాగార్జునసాగర్, జనవరి7(ఆంధ్రజ్యోతి): తనకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నస్థాయికి ఎదిగేలా ఉపయోగపడిన పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని విశ్రాంత ఐజీ మురళి అన్నారు. సాగర్ ఫైలాన్‌కాలనీలో ఉన్న ప్రభుత్వ మోడల్ హైస్కూల్‌లో విద్యానభ్యసించిన పలువురు విశ్రాంత ఉద్యోగులు పాఠశాలలో అన్ని తరగతి గదులకు రంగులు వేయించారు. అలాగే మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షుడు మురళీ, అనంతరాములు, పురుషోత్తం, సుధాకర్, రామయ్య, రామదాసు, ఏడుకొండలు, హెచ్‌ఎం శేషు, రాజబాబు, అంజయ్య, లక్ష్మి, భాగ్య, జయరాణి, రాజేష్, నరేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విశ్రాంత ఐజీ మురళి

## సాగర్‌లో స్పీకర్ ప్రత్యేక పూజలు



ఆలయంలో ప్రత్యేక పూజల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

నాగార్జునసాగర్, జనవరి7(ఆంధ్రజ్యోతి): శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం సాగర్ హిల్‌కాలనీ డౌన్ పార్కు ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం హిల్‌కాలనీకి చేరుకున్న ఆయనకు ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో 40 ఏళ్ల క్రితం వివేక్ వెంకటస్వామి హైదరాబాద్‌నుంచి ఏపీకి వెళుతున్న సమయంలో హిల్‌కాలనీ డౌన్ పార్కు వద్ద కారు ప్రమాదం జరిగిందన్నారు. ఆ సమయంలో వివేక్ వెంకటస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డారని, అక్కడ ఉన్న చిన్న ఆలయంలోలో అమ్మవారు ఉండటం చూసి, ఆమె దయతోనే తాను బతికానని వివేక్ వెంకటస్వామి చెప్పారన్నారు. నాటి నుంచి ప్రతి ఏటా ఉత్సవాల సమయంలో తమ బంధువులు అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్నారన్నారు. బంధువుల కోర్కె మేరకు ఆలయాన్ని సందర్శించినట్లు వివరించారు. ఆయన వెంట అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు రాంబాబు, శ్రీను, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌సీవో స్వప్న

నాగార్జునసాగర్, జనవరి7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అందించే మెనూలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ గురుకులాల ఆర్‌సీవో స్వప్న అన్నారు. నాగర్జునసాగర్ హిల్ కాలనీలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలను, కళాశాలను మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు.

## కష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగాలు

**విద్యా కమిషన్ రాష్ట్ర చైర్మన్ ఆకునూరి మురళి**

నాగార్జునసాగర్,జనవరి7(ఆంధ్రజ్యోతి): గిరిజన, ఆదివాసీలు ప్రభుత్వం అందజేస్తున్న విద్యావకాశాలను సద్వినియోగం చేసుకొని, కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని విద్యా కమిషన్ రాష్ట్ర చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. నాగార్జునసాగర్ హిల్‌కాలనీ ప్రాజెక్టు హౌస్‌లో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించే అఖిల భారత గిరిజన, ఆదివాసీ కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతులు మూడోరోజు మంగళవారం ఆకునూరి మురళి పాల్గొని మాట్లాడారు. గిరిజన, ఆదివాసీలు విదేశాల్లో చదువుకునేందుకు ప్రభుత్వం రుణాలు అందిస్తోందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, గిరిజన నాయకులు మునినాయక్, సక్రునాయక్, నరేందర్‌నాయక్, నాగేశ్వర్ నాయక్, పాండు పాల్గొన్నారు.

**బీసీ గురుకుల పాఠశాల తనిఖీ**

విద్యాశాఖ రాష్ట్ర చైర్మన్ ఆకునూరి మురళి సాగర్ హిల్‌కాలనీలో బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల, కళాశాలలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో బీసీ గురుకులాల ఆర్‌సీవో స్వప్న, ప్రిన్సిపల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఆకునూరి మురళి

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : డీఈవో

దామరచర్ల, జనవరి 7(ఆంధ్రజ్యోతి): అభ్యసన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని డీఈవో బొల్లారం భిక్షపతి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, వీర్లపాలెంలోని జడ్పీహైస్కూల్, ప్రాథమిక పాఠశాలల ను ఆయన ఆకస్మికంగా తనిఖీచేసి రిజిస్టర్, రికార్డులను పరిశీలించి సూ చనలు చేశారు. పాఠ్య ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, బోధనోపకరణాల ఆధారంగా తరగతి గదిలో అభ్యసన ప్రక్రియలు రూపొందించి పాఠ్యాంశంపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే సిలబస్ పూర్తయినందున పునరభ్యాసనం చేయించి విషయాల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి వార్షిక పరీక్షలకు సంసిద్ధులను చేయాలన్నారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలన్నారు. వీర్లపాలెం జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళిక డైరీలను పరిశీలించి, రాయని వారిని మందలించారు. ఒకే ప్రాంగణంలో ఉన్న రెండు ప్రాథమిక పాఠశాలలను కలిపి నిర్వహించాలని ఎంఈవోను ఆదేశించారు. ఆయనవెంట ఎంఈవో ఎం.బాలాజీనాయక్, ప్రత్యేక అధికారి అరుణ, ప్రధానోపాధ్యాయులు పుష్పలత, శంకర్, తదితరులు ఉన్నారు.

# పామాయిల్ సాగుకు మొగ్గు

» చందంపేట మండలంలో 70 ఎకరాల్లో సాగు » అంతర పంటలు సైతం వేసుకునే అవకాశం



చందంపేటలో పామాయిల్ సాగుచేసిన రైతులకు సూచనలు చేస్తున్న అధికారులు (ఫైల్)

ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం సద్వినియోగం చేసుకొని పామాయిల్ సాగుకు ఆసక్తి చూపుతు న్నారని చందంపేట మండల రైతులు. మండలంలో ప్రభుత్వం 200 ఎకరాల్లో పామాయిల్ సాగు చేపట్టాలని లక్ష్యం కాగా చందంపేట మండలంలో దాదాపుగా 70 ఎకరాల్లో సాగవుతోంది.

- (ఆంధ్రజ్యోతి,చందంపేట)

మండలంలోని చందంపేట, ముడుదండ్ల, చిత్రియాల, చందంపేట, ముర్పుహిల్ తదితర గ్రామాల్లో ఇప్పటివరకు 70 ఎకరాల్లో పామాయిల్ సాగు చేపట్టినట్టు దేవరకొండ డివిజన్ ఉద్యానవనశాఖ అధికారి రవినాయక్ తెలిపారు. పామాయిల్ సాగుచేసే రైతులకు ఎకరానికి ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.4,200 పంట సాగుకు సబ్సిడీ అంద జే యనున్నట్లు, అలాగే ఎస్సీ,ఎస్టీ రైతులకు పందశాతం సబ్సిడీ, బీసీలకు 90 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందజే స్తుంది. అంతేకాకుండా పామాయిల్‌కు అంతర్జా తీయంగా డిమాండ్ ఉండడంతో అధికారులు సూచన మేరకు మం డలంలో ఇంకా 200 ఎకరాలు లక్ష్యంగా పెట్టు కున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తుం డడంతో రైతులు ఈ సాగుపై ఆసక్తి చూపుతున్నా రు. మూడేళ్లలో చేతికి వస్తుందని, మూడేళ్ల కాలంలో అంతర పంటలుగా వేరుశనగ, పత్తి, కంది తదితర పంటలు వేసుకొని రైతు లు లాభాలు ఆర్జించవచ్చు.

మూడేళ్ల తరువాత చేతికొచ్చే సమయంలో ఎకరానికి 10నుంచి 15 టన్నుల దిగుబడి వస్తుందని ప్రస్తుత ధరప్రకారం ఎకరానికి రూ.1.50 లక్షల గిట్టుబా టు అదుతుందని రైతులు తెలుపుతున్నారు. 1993 పా మాయిల్ చట్టం ప్రకారం మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తుం దని, కొనుగోలు చేసిన వారం రోజుల్లో సంబంధి త రైతు బ్యాంక్ ఖాతాలో నగదు జమ అవుతాయి.

**రైతులు ముందుకు రావాలి**



రైతులు పామాయిల్ సాగుకు ముందుకు రావాలి. ప్రభుత్వం అందించే సబ్సిడీని రైతులు ఉపయోగించుకొని పామాయిల్ సాగుచేసుకోవాలి. సాగుచేసే రైతులకు 90 శాతం సబ్సిడీతోపాటు మూడేళ్ల పాటు ప్రతి ఎకరానికి రూ. 400 చొప్పున ప్రభుత్వం చెల్లి స్తుంది. పంట చేతికొచ్చే సమయానికి ప్రభుత్వమే కొను గోలు చేసి రైతుల ఖాతాల్లో నగదు జమచేస్తుంది

- రవినాయక్, ఉద్యానవనశాఖ అధికారి, దేవరకొండ డివిజన్

**మూడేళ్లుగా సాగు చేస్తున్నా**



మూడు ఎకరాలలో పామాయిల్ సాగుచేస్తున్నా. ప్రస్తుతం వ్యవసాయం లో పెట్టుబడి విపరీతంగా పెరిగింది. దీంతో అధికారుల సూచన మేరకు మూడు పామాయిల్ సాగు చేస్తున్నాను. రానున్న కాలంలో పామాయిల్ సాగుకు అధిక డిమాండ్ వస్తుంది.

- గోనెల శివ,

## కోమటిగూడేన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలి



ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

త్రిపురారం, జనవరి7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోమటి గూడే న్ని గ్రామపంచాయితీగా ఏర్పాటు చేయాలని ఎంపీ కుందూరు రఘు వీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిని గ్రామస్తులు హైద రాబా ద్‌లో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో కోమటి గూడెం ఉన్నందున అభివృద్ధి లేకుండా పోయిందన్నారు. ఇప్పటి వరకు కనీసం శ్మశాన వాటిక, సిమెంట్ రహదారులు, తాగు నీరు, విద్యుత్ వీధిలైట్లు ఏర్పాటు లేదని పేర్కొన్నారు. కంపసాగర్ సుమారు 4 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో రేషన్, పింఛన్లు, ఓటు హక్కు ను వినియోగించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని వివరిం చారు. కోమటి గూడెంలో 200 ఇళ్లు 300 మంది ఓటర్లు ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందు ప్రత్యేక పంచాయతీ చేయా లని కోరారు. కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయతీ అధికారికి సమస్య విన్నవించామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో నక్క కోటేష్, శంకర్, జొన్నలగడ్డ నరేష్, కృష్ణయ్య, హనుమంతు, మహేష్, కొండా భాస్కర్, మట్టయ్య, గజ్జి శేఖర్, బూర మధు, ఆలంపల్లి నాగయ్య, బాలకృష్ణ, చిన్ని మహేష్, నాగరాజు, శంకర్ తదితరులున్నారు.

## డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి





సమావేశంలోమాట్లాడుతున్న ఏఎస్పీ మౌనిక

దేవరకొండ, జనవరి 7(ఆంధ్రజ్యోతి) : డ్రైవర్లు జాగ్రత్తలు పాటి స్తూ వాహనాలు నడపాలని ఏఎస్పీ పి.మౌనిక సూచించారు. జాతీ య రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థాని క ఆర్టీసీ డిపోలో నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొని మా ట్లా డారు. వాహన డ్రైవర్లు తగు జాగ్రత్తలు పాటించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని సూచించారు. ప్రయా ణికు లను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్లు తగు జాగ్ర త్తలు పాటించాలన్నారు. అనంతరం ఏఎస్పీని సన్మానించారు. కార్యక్రమంలో సీఐ నరసింహులు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదు లు, ఎంఎఫ్ కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు సభ్యుడు పాపరాజు, సమద్, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి**

మాడ్గులపల్లి(ఆంధ్రజ్యోతి):ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియ మాలు పాటించి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎంవీఐ వీర స్వామి, ఎస్ఐ కృష్ణయ్య సూచించారు. మండలంలోని టోల్‌గేట్ వద్ద మంగళవారం వాహనదారులకు రోడ్డు భద్రత అంశాలపై వారు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు లో వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యంతాగి, సెల్‌ఫోన్ మా ట్లా డుతూ డ్రైవ్ చేయవద్దని సూచించారు.

## 108 సేవలను వినియోగించుకోవాలి



అత్యవసర మందులను తనిఖీ చేస్తున్న మధు

హాలియా, జనవరి 7(ఆంధ్రజ్యోతి): 108 సేవ లను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని 108 జిల్లా డివిజన్ మైద్యా ధికారి మైమధు తెలిపారు. మంగళవారం హాలియాలో 108 వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వాహనంలో అత్యవసర పరికరాలు, వాటి పనితీరు సరిగా ఉండా లేదా అని పరిశీలించారు. అలాగే అత్య వసర మందులను చెక్ చేశా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దవూర, నాగార్జునసాగర్, త్రిపురారం మండలం వాహనాలను కూడా అత్యవసర సమయంలో ప్రజలు ఉపయోగించుకోవాలని వారు సూచించారు.

## ఎమ్మార్పీఎస్ చిన్నఅడిశర్లపల్లి కార్యవర్గం



నియామక పత్రం అందుకుంటున్న కొత్త కార్యవర్గం

కొండమల్లేపల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్నఅడి శర్లపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కార్యవర్గాన్ని మంగళవారం కొండ మల్లేపల్లి మండలాధ్యక్షుడు ఎదుళ్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎన్ను కున్నారు. గ్రామ అధ్యక్షుడిగా గద్దం గిరిబాబుమాదిగ, ఉపా ధ్యక్షు లుగా కూర పెద్ద సైదయ్య, వంగూరి అంజనేయులు, కార్యదర్శిగా కూర రమేష్ మాదిగ, సహాయ కార్యదర్శిగా వంగూరి చిన్న వెంకట య్య మాదిగ, కోశాధికారిగా కూర కృష్ణ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్, కూర సాలయ్య, గద్దం శ్రీరాములు, కూర దేవేందర్, ఆదెప్ప ఇద్దయ్య, వెంకటయ్య, శివ, ఇద్దయ్య, నర్సింహ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

దేవరకొండ, జనవరి 7(ఆంధ్రజ్యోతి) : దేవరకొండ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పి ంచాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొం డ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల నల్ల వెంకటయ్య మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తు న్నారని, ఇప్పటికైనా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బిజిలి లింగయ్య, ఎండీ రహీం, మైనం లక్ష్మణ్, జ్యోతి, ఎండీ.షేక్ ఇక్బాల్ వలి, నాగమణి, భాగ్యమ్మ, ఎం.యోసేబు, పాండు, రెడ్యానాయక్ తదితరులున్నారు.

## మనుషుల్లో జడత్వం పెరుగుతోంది

● వేనేపల్లి పాండురంగారావు



మిర్యాలగూడ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): సున్నితత్వాన్ని కోల్పోయి మనుషుల్లో జడత్వం పెరుగుతోందని మట్టిమనుషుల వేదిక కన్వీనర్ వేనేపల్లి పాండు రంగారావు అన్నారు. మిర్యాల గూడలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఛత్తీ స్‌గఢ్‌లో యువ విలేకరిని అతి కిరాతకంగా హత్య చేసినప్పటికీ పౌర సమాజంలో స్పందన కరువైందని అన్నారు. సినిమాల్లో అవినీతి అక్రమాలను ఎదురించే పాత్రికేయులు, న్యాయవాదులు, ప్రజా సం ఘాలు వారిని కిరాతకంగా చంపుతున్నట్లు చూపుతున్నారన్నారు. సినిమాలు జీవితాలను ప్రభావితం చేస్తున్నాయా, జీవితాలు సినిమాలను ప్రభావితం చేస్తున్నాయో తెలియడం లేదని పేర్కొన్నారు. అభివృద్ధి పేరిట జరుగుతున్న ఆరాచకాలు విధ్వంసంలో భాగమేనని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ ఉదంతంపై ప్రజా సంఘాలు స్పందించి దోషులకు సరైన శిక్షపడేలా చూడాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ కోసం నిజాయతీగా పని చేసేవారిని కాపాడుకోవాలన్నారు. ఇలా ంటి దుర్మార్గాలపై న్యాయస్థానాలు శీఘ్రంగా స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం : బీఆర్ఎస్

చింతపల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకటరెడ్డి అన్నారు. మం డలంలోని గొల్లపల్లిలో మంగళవారం ఆయన విలేకరులతోమాట్లాడారు. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి కోసం రూ. 15 వేలు ఇస్తామని చెప్పి నేడు రూ.12 వేలు ఇవ్వడం సరి కాదన్నారు. ఏడాది కావస్తున్న రైతాంగ సమస్యల పరి ష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సీఎం కొనుగోలు కేంద్రా ల్లో తేమ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి



అంగడిపేట సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మం డలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద గల ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఉమ్మడి పీఏపల్లి మండల ముఖ్యకార్యకర్తల సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్య కర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మీ గ్రామాల్లో ఉన్న సోషల్‌మీడియా కోఆర్డినేటర్లను ప్రోత్సహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన అండగా ఉంటానని అన్నారు. కొత్తపాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పని చేయాలన్నారు. గత ఎన్నికల్లో మహిళల పాత్ర చాలా కీలకం అయిందని, ఈ సారి లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపొందాలంటే మహిళల కీలక పాత్ర పోషిస్తారని వారిని పార్టీలో మరుగ్గా పాల్గొ నేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గడప గడపకూ ప్రచారం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్ష్యంగా కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి , రాబోవు స్థానిక పోరులో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల పనిచేయాల న్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని వారి విమర్శలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కార్య కర్తలకు దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ మండ లాధ్య క్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నెల్లికంటి సత్యం, ఏర్పాటు చేసినటు సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నల గోవర్ధన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోడియానాయక్, మండల ప్రధాన కార్య దర్శి ఆదేప్ప నరేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏడుకొండలు యాదవ్, వంగాల ప్రతాప్‌రెడ్డి, పోల్యా లు వెంకటరెడ్డి, తేరా సత్యంరెడ్డి, లచ్చిరెడ్డి,బోల్లు గోవిం ద్, వంగాల వెంకటరెడ్డి,పాండునాయక్, ఆయా గ్రామ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**మద్దెలమ్మ ఆలయంలో పూజలు**

దేవరకొండ, (ఆంధ్రజ్యోతి) : దేవరకొండ పట్టణం లోని మద్దెలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, సిరాజ్ ఖాన్, మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, జానీయాదవ్, గోవిందుయాదవ్, పున్న వెంకటేశ్వర్లు, కొండ శ్రీశైలం యాదవ్, కొర్ర రాంసింగ్, కిన్నెర హరికృష్ణ పాల్గొన్నారు.

## 11 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

తిరుమలగిరి(సాగర్),జనవరి7(ఆంధ్రజ్యోతి): మండలంలోని జాల్‌తండాలో శ్రీ దత్తాత్రేయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు జిల్లా స్థా యి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు ని ర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 30,116, ద్వితీయ బహుమతిగా రూ. 20, 116, తృతీయ బహుమతిగా రూ.10,116 అం దించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడా కారులు ఎంట్రీ ఫీజు రూ.1,116 చెల్లించి పే ర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9014106590, 7661040426 నంబర్లను సం ప్రదించాలని నిర్వాహకులు గణేష్, చందర్, హరిలాల్, భరత్, బాలు కోరారు.

## నేడు పశువైద్య శిబిరం

నిడమనూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మార్కెట్ కమిటీ నిడమనూరు ఆధ్వర్యంలో మండలంలోని పార్వతీపురం గ్రామంలో బుధవారం పశు వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, కార్యదర్శి తోట చందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో పశువు లకు వివిధ వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడంతో పాటు అవసరమైన చికిత్స నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు. పరిసర గ్రామా ల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## దాడులు సరికాదు : బీజేపీ

చింతపల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): హైద రాబాద్ (నాంపల్లి) బీజేపీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు దర్నా పేరుతో బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయడం సరికాదని బీజేపీ మండలాధ్యక్షుడు శివర్ల రమేష్ యా దవ్ అన్నారు. చింతపల్లిలో మంగళ వారం ఆయన మాట్లాడారు. ఎన్నికల ము ందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయ కుండా ఇలాంటి దాడులు చేస్తూ పరి పాలన చేయడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తగా ఉండా లని ఆయన హెచ్చరించారు.

● కొండమల్లేపల్లి, (ఆంధ్రజ్యోతి): హైద రాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో కాంగ్రెస్ కు చెందిన పలువురు దాడి చేయడాన్ని ఆ పార్టీ యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూత రాజు భరత్‌కుమార్ మంగళవారం ఒక ప్రక టనలో ఖండించారు. దాడికి పాల్పడిన వా రిపైచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు.

## '10లోగా ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలి'

మిర్యాలగూడ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ముప్పా రామారావు కోరారు. మంగళ వారం ఆయన స్థానికంగా మాట్లాడారు. 12 నెలలుగా ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ చెల్లించక పోవడంతో హాస్పిటల్స్ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఆర్థిక ఒడి దొడుకుల మధ్య ఆరోగ్యశ్రీ సేవలు కొనసా గించే పరిస్థితులు లేవన్నారు. జనవరి 10 లోగా బకాయిలు చెల్లించి సమస్యను పరి ష్కారించాలని లేనిపక్షంలో ఆరోగ్యశ్రీ సేవలను పూర్తిగా నిలిపివేస్తామని నిరతకట్ల తెలియ జేసినట్లు ఆయన తెలిపారు.

## హెచ్‌ఎంపీవీ వ్యాప్తిపై అపోహలు వద్దు : ఎమ్మెల్యే

మిర్యాలగూడ అర్బన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): హెచ్‌ఎం పీవీ వ్యాప్తిపై అపో హలు వద్దని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఏఆర్ గార్డెన్‌లో వైరస్‌వ్యాప్తిపై ఏర్పాటు ఐఎంఏ ఉపాధ్యా యులతో సమన్వీగా ఏర్పాటు చేసిన అవ గాహన సదస్సులో సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచాన్ని కుది పేసిన కరోనా సందర్భంలో ప్రజలు అను సరించిన వ్యక్తిగత జాగ్రత్తలను ప్రస్తుత పరి స్థితుల్లో పాటించాలని కోరారు. హెచ్‌ఎంపీవీ వైరస్ ప్రమాదకర స్థాయిలో లేనప్పటికీ ఐదే ళ్లలోపు చిన్నారులు ఇంట్లో ఉంటున్నారు.





హెచ్‌ఎంపీవీ కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

పిల్లలు, వృద్ధులపై ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అవ కాశం ఉందన్నారు. పిల్లల్లో వైరస్ లక్షణాలు వ్యాపిం చకుండా ఉపాధ్యాయులంతా తీసుకోవల్సిన జాగ్రత్తలపై విద్యార్థుల పాటించాల్సిన వ్యక్తిగత జాగ్రత్తలను వివరించాలన్నారు. ఉపా ధ్యాయుల నుంచి తెలుసుకున్న అంశాలను విద్యార్థులు తమ కుటుంబసభ్యులకు వివరించాలన్నారు. ఇంట్లో ప్రభుత్వ పాఠ శాలలు, వసతి గృహాల్లో ఉండే పిల్లల ఆరోగ్య స్థితిగతులపై ఉపాధ్యాయులు, వార్డెన్లు నిరంతర పర్యవేక్షణ కొనసా గించాలన్నారు. జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులకు సహాలు, సూచనలు పాటించాలన్నారు. ప్రజలు మాస్క్ ధరించి బయటకు రావాలని కోరారు. ప్రస్తు తం వైరస్ వ్యాప్తిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించే విధంగా సామాజిక సేవా కార్యకర్తలు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో పలు వురు ప్రభుత్వ వైద్యులు, ఐఎంఏ ప్రతినిధులు, డిప్యూటీ డీఎంహెచ్ఓ కేసా రవి,ఎంఈవో బాలాజీనాయక్, లక్ష్మణ్‌నాయక్, డాక్టర్ జాడి రాజు, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

హాలియా, జనవరి 7(ఆంధ్రజ్యోతి): సావిత్రి బాయి పూలే ఆదర్శంగా తీసుకొని మహిళలు ఎదగా లని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మారేపల్లి గ్రామ జడ్పీ హెచ్ఎస్ పాఠశాల మహిళా ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, స్వర్ణలతను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారిని శాలు వాలు, పూలమాలలతో సన్మానించి వారికి మె మెంటోలను అందజేశారు.

కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి పెరుమాళ్ల వెం కటేశం, మద్దెల ప్రసాద్, కెనాగయ్య, ముచ్చర్ల శ్రీనయ్య, పాఠ శాల ఉపాధ్యాయులు చక్రవర్తి, డి.రవి, విద్యా ర్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శరతులు లేకుండా రైతు భరోసా అందించాలి

మాడ్గులపల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి):పట్టా కలిగిన రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను మరోసారి మోసం చేసేందుకే రైతు భరోసాపై షర తులు విధించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందన్నారు. పట్టా కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని, ఆదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఎకరాకు రూ.7,500 చొప్పున సంవత్సరానికి రూ.15వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు నరసింహ, నాగ రాజు, జానిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు**

దేవరకొండ (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీలను విస్మరించి ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంటు అంజయ్య అన్నారు. మంగళవారం దేవరకొండలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు రైతులతో పాటు నిరుద్యోగయువకులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేవలం రాజకీయలబ్ధి కోసమే కాలయాపనచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజలు సంక్షేమానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రెడ్డి శంకర్, అర్జు న రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మిపతి, చిత్రియాల నాగేంద్ర, చిత్రం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని అధిగమిస్తూ..

కొండమల్లేపల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా విద్యనభ్యసించాలని మానసిక నిపుణుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు సెహాన్‌వీసు పేర్కొ న్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల పాఠశాల, కళాశాలల్లో విద్యార్థు లకు మానసిక ఒత్తిడి అంశంపై అవ గాహన కల్పించారు. విద్యార్థులు చదువుల్లో క్రమం లో విద్యార్థినులు ఒత్తిడికి గురికాకుండదని, తమకు సందేహమున్న అంశాలను ఉపా ధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. రామకృష్ణ ప్రిన్సిపాల్ శారీలు, రమ, కవిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న శేషు

## మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి : ఎస్ఎఫ్ఐ



గుడిపల్లి జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు చేస్తున్న నాయకులు.

పెద్దఅడిశర్లపల్లిజనవరి 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యా ర్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఏజెన్సీ నిర్వాహకులకు చెల్లించే ధరలను పెం చాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్ కోరారు. మంగళవారం గుడిపల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు మెస్‌ఛార్జీలు ఎస్ఎఫ్ ఐ పోరాటం ఫలితంగా పెంచారన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఏజెన్సీ నిర్వాహకులకు చెల్లించే ధరలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో రమావత్ చరణ్, శివ, మనో హర్, అంజనేయులు,యాదయ్య, సుందర్, సోమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

## టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీకాంత్ నాయక్

దేవరకొండ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): దేవరకొండలోని బంజారా భవన్‌లో టీజీయూఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాణావత్ సైదులు, ఉపాధ్యక్షుడు మూడ్ తిరుపతి ఆధ్వర్యంలో మంగళ వారం ఉపాధ్యాయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా కుర్ర శ్రీకాంత్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ పంతునాయక్, తదితర సభ్యులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్రఅధ్యక్షుడు కేతావత్ గోవింద్ కృతజ్ఞతలు తెలిపారు.